



# విజయభాను







విశాఖపట్నం, శుక్రవారం 09-08-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 287 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పంట నష్టపరిహారం పంపిణీ సహా

# అదనంగా ఐదు వేలివ్వండి



- ముంపు గ్రామాలపై జగన్ విహంగవీక్షణం
- ఉచితంగా విత్తనాలు పంపిణీ చేస్తాం
- పునరావాస శిబిరాలలో భోజనాలు ఏర్పాటు చేయండి
- ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి

రాజమహేంద్రవరం: గోదావరిలో వరద నీరు పెరగడంతో ప్రభావితమైన గ్రామాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విహంగవీక్షణం ద్వారా పరిశీలించారు. అనంతరం రాజమహేంద్రవరంలో వరదలపై ఆయన అధికారులతో సమీక్షించారు. ముంపు బాధిత ప్రాంతాల్లోని కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలన్నారు. పునరావాస శిబిరాలకు తరలించిన తరువాయి 2లో..

## మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న



న్యూఢిల్లీ: దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో 2019 సంవత్సరానికి గాను ముగ్గురు ప్రముఖులకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ భారతరత్న అవార్డులను తరువాయి 2లో..

## జగన్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- ఆడపడుచులకు అండగా మహిళా మిత్ర ప్రారంభం
- మహిళల రక్షణ అందరి బాధ్యత
- మహిళాభ్యుదయంతోనే సమాజ పురోభివృద్ధి
- ఏపీ హోంమంత్రి సుచరిత, డిజిపి గౌతమ్ సవాంగ్

విశాఖ సిటీః జగనన్న రాజ్యంలో మహిళా భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతోందని, సమాజంలో ఏ మహిళకైనా అన్యాయం జరిగితే మహిళా మిత్ర, సైబర్ మిత్ర నెంబర్లకు ఫోన్ చేసి నిర్భయంగా తెలియజేయాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. గురువారం విశాఖపట్నంలో ఆర్కేబీచ్ వద్ద గల ఏయూ కన్వెన్షన్ సెంటర్ వుమెన్ సేఫ్టీ ఇన్ స్పేస్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సమాజానికి సాంకేతిక ఎంత ఉపయోగము కలదో తరువాయి 2లో..



## మేడిన్ ఆంధ్రా

# కియా సెల్టాస్ విడుదల

ఆటోమొబైల్ రంగంలో నవశకం



వార్త 8వ పేజీలో..

## ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

### విద్యాశాఖ మంత్రి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి: ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ ఫలితాలను విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ గురువారం విడుదల చేశారు. 60 కేంద్రాల్లో 14,676 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా వారిలో 9,382 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలలో 53.12శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 14,077 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 7,478మంది పాసయ్యారు. పదో తరగతి ఫలితాల్లో గుంటూరు జిల్లా 88శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో నిలవగా వైఎస్సార్? జిల్లా చివరి స్థానంలో ఉంది. ఇక ఇంటర్ ఫలితాల్లో 71.96 శాతంతో తరువాయి 2లో..

## సంఝౌతా ఎక్స్‌ప్రెస్ రద్దు

### పాక్ ప్రభుత్వం ప్రకటన



దిల్లీ: భారత్, పాక్ మధ్య నడిచే సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేసినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. భద్రతాపరమైన కారణాల నేపథ్యంలో సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌ను వాఘా సరిహద్దు వద్ద నిలిపివేసినట్లు వారు తెలిపారు. దీంతో వాఘా-అటారీ మధ్య ప్రయాణికులు కాసేపు వేచి ఉండాల్సి వచ్చింది. మధ్యాహ్నం 2.14 సమయంలో భద్రతాపరమైన కారణాల వల్ల రైలును వాఘా సరిహద్దు వద్ద నిలిపివేసినట్లు పాక్ నుంచి మాకు సమాచారం వచ్చింది. ఇబ్బందులు ఏమీ లేవు రైలు చేరుకోవాల్సిన సమయానికి కచ్చితంగా రావాలి.. అవసరమైతే మా సిబ్బంది రైలుకు రక్షణ కల్పిస్తారని చెప్పినట్లు భారత రైల్వే అధికారులు తెలిపారు. ఈ మేరకు భారత భద్రతా సిబ్బంది వాఘా సరిహద్దుకు చేరుకుని రైలును తీసుకొచ్చారు.. మరో తరువాయి 2లో..

## చట్టాలతో అవగాహనతోనే సత్ఫలితాలు సాధ్యం

సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్

వార్త 8వ పేజీలో..

# మానవ మృగానికి ఉరి

- సర్వత్రా హర్షం
- పాశవికంగా అత్యాచారం.. హత్య..
- వరంగల్ జిల్లా కోర్టు సంచలన తీర్పు



వరంగల్‌ః ఓరుగల్లులో మానవ మృగం తొమ్మిది నెలల చిన్నారిపై అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి చిన్నారి ప్రాణం తీసిన ఘటన సభ్య సమాజాన్ని ఆవేదనకు గురి చేసింది . ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుని ఆ కామాంధుడిని ఉరి తియ్యాలని డిమాండ్ చేశారు . ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చెయ్యాలని కోరారు. చిన్నారిని రేప్ చేసి చంపేసిన నేరస్తుడికి ఉరి శిక్ష విధించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ప్రతి తరువాయి 2లో..






## ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా వాసిరెడ్డి పద్మ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం జీవో విడుదల చేసింది. కాగా ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవికి నన్నపనేని రాజకుమారి బుధవారం రాజీనామా చేసిన విషయం విదితమే. ఈ మేరకు తన రాజీనామా లేఖను గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు అందచేయడంతో.. ఆయన ఆమోదించారు.




# వర్సిటీని సందర్శించిన హోంమంత్రి మేకపాటి సుచరిత

## స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత

### ఘన స్వాగతం పలికిన ఆచార్యులు, ఉద్యోగులు



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర హోంమంత్రి మేకపాటి సుచరిత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనితలు గురువారం ఉదయం సందర్శించారు. ముందుగా ఏయూలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి సి.ఆర్ రెడ్డి, జాతిపిత మహాత్మ గాంధీ, మహానేత వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేశారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు మంత్రులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

కార్యక్రమంలో ఏయూ ప్రిన్సిపాల్స్, ఆటా అద్యక్షులు జాలాది రవి, ఎస్సీ,ఎస్టీ బిసి సి బోధన ఉద్యోగుల సంఘం అద్యక్షులు ఆచార్య పి.అర్జున్ ,

ఏయూ ఇయూ అద్యక్షులు జి.రవికుమార్ పెద్దసంఖ్యలో ఆచార్యులు పాల్గొని మంత్రులకు స్వాగతం పలికారు.



# కామ్రేడ్ సూర్యనారాయణ ప్రజల మనిషి

## సీపీయం నాయకులు డి.గంగరాజు



కామ్రేడ్ సూర్యనారాయణ వర్ధంతి సందర్భంగా గిరిజనసంఘం నాయకులు నివాళులు

అనంతగిరి : కామ్రేడ్ ఎం.సూర్యనారాయణ ఆరవ వర్ధంతి సందర్భంగా గిరినసంఘం నాయకులు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కామ్రేడ్ సూర్యనారాయణ ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగే వారని. కొని యాడారు పేదప్రజల గురించి ఎప్పుడు తపన పడేవారని సీపీఎం నాయకులు డి గంగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో. కె మొస్య, ఎస్.కొండలరావు, గిరిజన సంఘం నాయకులు జె. సుబ్బారావు అంగన్వాడీ యూనియన్ నాయకు రాలు సిఎస్ కళవతి పి.మంజుల కె.శాంతి ఎరకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

## - జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు పచ్చని చెట్లను అందిద్దామని జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేకాధికారి డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. హరిత విజయనగరం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ముందుగా పిచ్చిమొక్కలను తొలగించారు. అనంతరం మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ మొక్కలు మనిషికి కావాల్సిన ఆక్సిజన్, నీడను ఇస్తాయని, వాటిని విరివిగా నాటి భవిష్యత్ తరాలకు అందిద్దామన్నారు. జిల్లాలో ఉద్యమంలా మొక్కలు నాటే కార్య క్రమాన్ని చేపడుతున్నామన్నారు. మొక్క లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్య తను ప్రజలకు అప్పగిస్తున్నామన్నారు. అలాగే అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతీ ఇంటి వద్దకు మొక్కలను సరఫరా చేస్తున్నామన్నారు. మొక్కలునాటి మూడు సంవత్సరాలు సంర క్షించిన వారికి డ్రా తీసి బంగారు నాణెంను బహుమతిగా అందజేస్తామన్నారు. ఖాళీ స్థలాల్లో, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి విజయ నగరం పట్టణాన్ని నందనవనంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

ఈ కార్య క్రమంలో కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఆర్టీసీ ఆర్ఎం ఎ.అప్పలరాజు, డిఎం ఎన్.బాపిరాజు, సామాజిక అటవీశాఖ అధికారి బి.జానకీరామ్, రేంజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి

పెద్దాపురం : 'ఉద్యానవనం' పంటలపై రైతులు దబుష్టి సారించాలని, దాని ద్వారా ఆర్థికాభివృద్ధికి సహకరించాలని పెద్దాపురం ఉద్యానవనశాఖ అధికారి ఎన్.సుజాత అన్నారు. మండలంలో గల ఆనూరు గ్రామంలో జరిగిన జీడిమామిడి, మామిడి రైతులకు కొమ్ము కత్తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ సరఫరా చేసిన పరికరాల వలన కలిగే లాభాలను వివరించారు. పరికరాలను ఉద్యాన పంటల అభివృద్ధికి తప్పనిసరిగా ఉపయోగించవలసిన పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఇవోలు సత్తిబాబు, సత్యనారాయణ, రాఘవ, త్రిమూర్తులు, నరేష్‌కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 నుంచి

# గోవాడ వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు

చోడవరం : మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో గల శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 12 సోమవారం నుంచి,16 శుక్రవారం వరకు శ్రీ వారి పవిత్రోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి తిరువెంగళాఛార్యులు(పెదబాబు) తెలిపారు.త్రిదండి శ్రీ మన్నారాయణ రామునుజజనజీయర్ స్వామి మంగళ శాసనాలతో సింహాచల దేవస్థానం రిటైర్డు ప్రధాన పురోహితులు మోర్తా సీతారామాఛార్యులు, కొయిల్‌కందాడై శ్రీనివాస జగన్నాదాఛార్యులు పర్యవేక్షణలో పవిత్ర సమర్పణ అత్యంత వైభవోపేతంగా ఉంటుందన్నారు. ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు, షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, స్థానిక భక్త బృందం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తరించాలని కోరారు.

## 10న జరగనున్న జాబ్ మేళాను

# విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : పట్టణంలోని ఉషోదయ విద్యా సంస్థల ప్రాంగణంలో ఈ నెల 10న జరగబోయే మొగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ గురువారం తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చి ప్రోత్సహించేందుకు స్థానిక శాసన సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, శనివారం ఉదయం 9 గంటల నుంచి జరిగే ఈ జాబ్ మేళాలో 30 కి పైగా ప్రఖ్యాత కంపెనీలు ఉద్యోగ అవకాశములు కల్పిస్తున్నాయని, 10 వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, పి.జి, డిప్లొమా, బి.టెక్, ఎం.బి.ఏ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# కామ్రేడ్ సూర్యంకు ఘన నివాళి



విశాఖపట్నం : సిపిఎం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎం.సూర్యనారాయణ 5వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కార్యాలయంలో ఈరోజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నామనబాబు అధ్యక్షతన జరిగింది. ఆయన చిత్రపటానికి సిపిఎం విశాఖ నగర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.పద్మనాభరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి సభలో వి.ఎస్.పద్మనాభరాజు మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే సిపిఎం పార్టీ ఉద్యమంలోకి వచ్చిన సూర్యనారాయణ లేని లోటు తీర్చలేనిదన్నారు. పేద దళిత కుటుంబంలో జన్మించి, సంక్షేమ హాస్టల్‌లోనే విద్యాభ్యాసం చేసి, విద్యార్థి దశ నుండే ప్రజానేతగా ఎదిగాడన్నారు. పేదల పక్షాన నిలిచిన నేత. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు. ఆయన కులవివక్షపోరాట సంఘం ఉద్యమ ప్రారంభంలో జిల్లాలో దళిత పేటల్లో ఉన్న వివక్ష రూపాలపై తిరుగుబాటు చేశారు. పార్టీ పూర్తికాలం కార్యకర్తగా వచ్చిన అనంతరం ఏజెన్సీలో బాధ్యతలు అప్పగించినా ఎన్నో కష్టాలకోర్చి దాదాపు 15 ఏళ్లు అక్కడ ఉద్యమ నిర్మాణంలో కీలకభూమిక వహించారన్నారు. ఏజెన్సీ బాక్సైట్, చైనాక్లే, 1/70 పోరాటాలు నిర్వహించడంలో క్రియాశీలకమైన పాత్ర నిర్వహించారన్నారు. సిపియం పార్టీని ఏజెన్సీ ప్రాంతంలో గ్రామగ్రామానికి తీసుకెళ్ళడంలో ఎంతో శ్రమించారన్నారు. సమస్యలను అధ్యయం చేయడం, వాటిని తీసుకోవడంలోనూ, పోరాటాలు నిర్వహించ డంలో సూర్యనారాయణ మంచి నేర్పరన్నారు. నాయనబాబు మాట్లాడుతూ భౌతికంగా సూర్యానారాయణ మరణించినా ఆయనలోని ఉన్న అనేక అంశాలను మనం పాటించడం, దేశంలో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, కార్మిక చట్టాల్లో జరుగుతున్న మార్పులు, వన్యప్రాణ సంరక్షణ పేరుతో గిరిజన ప్రజలను కొండల నుండి గెంటివేయాలని జరుగుతున్న కుట్రల నేపథ్యంలో ఆయన మన మధ్యలేకపోవడం కమ్యూనిస్టు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. ఆయన ఏ ఆశయం కోసం కృషిచేశారో ఆ ఆశయ సాధన కోసం మనం కృషిచేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళని తెలియజేశారు. ఈసభలో సిపియం నాయకులు జి.పోలేశ్వరరావు, వి.కృష్ణమూర్తి, కె.ఈశ్వరరావు, విహెచ్.దాసు, ఎ.రాజు, ఎం.సూరీడు తదితరులు పాల్గొన్నారు.

## 215 ఎకరాల్లో

# జీడి, కొబ్బరి తోటల పెంపకం

కోటవురట్ల : అర్హులైన చిన్న సన్న కారు రైతుల భూముల్లో జీడి, కొబ్బరి తోటలను పెంపకానికి చర్యలు చేపట్టామని ఉపాధి హామీ ఏపిఒ నాగరాజు తెలిపారు. సుంకపూర్, తంగేడు గ్రామాల్లో గల భూముల్లో జీడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది 215 ఎకరాల్లో జీడి, కొబ్బరి మొక్కలను నాటుతున్నామన్నారు. జీడి తోటలు పెంచే వారికి మూడేళ్లకు రూ.1.25లక్షల వరకూ ఇస్తామన్నారు. ఆక్సాహెబ్‌పేట, సుంకపూర్ రహదారిలో 400 మొక్కలను నాటడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ క్షేత్ర సహాయకులు ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మానవ మృగానికి ఉరి

ఒక్కరి మనసుల్ని ఆవేదనకు గురి చేసిన ఈ కేసులో నేరస్తుడికి ఎలాంటి శిక్ష విధిస్తారు అన్న ఉత్కంఠకు తెర పడింది. కోర్టు చిన్నారి కేసులో సంచలన తీర్పు వెలువరించింది. కామాంధుడు ప్రవీణ్‌కు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. మొదటి అదనపు జిల్లా కోర్టు జడ్జ్ జయకుమార్ ఈ సంచలన తీర్పు వెలువరించారు. కామాంధుడు ప్రవీణ్‌కు ఉరి శిక్ష వేస్తూ వరంగల్ జిల్లా కోర్టు తీర్పు వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని టైలర్ స్ట్రీట్ లోని పాలచందాలో 9 నెలల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనపై ఓరుగల్లులో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి . కామాంధుడిని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి . మరొకరు ఇలా చేయకుండా ఉండాలంటే ఆ కామాంధుడికి ఉరి శిక్ష వేయాలని అందరూ ముక్త కంఠంతో కోరారు . చిన్నారికి న్యాయం కావాలని నగరంలో బ్యానర్లు ఏర్పాటు చేశారు. కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులను నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని చేసినా, ఎంత చేసినా బాలిక పాశవిక దాడిలో ప్రాణం పోగొట్టుకుంది.. కానీ 9 నెలల చిన్నారిని రేప్ చేసి చంపిన వాడికి మాత్రం ఇంకా శిక్ష పడలేదు అని ఇన్ని రోజులు అంతా ఆవేదన చెందారు. చివరికి గురువారం ఉరిశిక్ష విధించి చిన్నారులపై జరిగే పాశవిక దాడులపై కఠినంగా స్పందిస్తామని తేల్చి చెప్పింది న్యాయస్థానం. తీర్పు ఇవ్వనున్న నేపథ్యంలో భారీగా మోహరించిన పోలీసు బలగాలు.

# పంట నష్టపరిహారం పంపిణీ సహా అదనంగా 5 వేలివ్వండి

కుటుంబాలకు భోజనాలు అందించాలని అధికారులకు సూచించారు. వాటితో పాటు అదనంగా ఆయా కుటుంబాలకు రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశించారు. ఇళ్లు, పంట నష్టపోయినా నిబంధనల ప్రకారం అందే సహాయం కాకుండా ప్రత్యేకంగా రూ.5వేల ఆర్థిక సహాయం చేయనున్నట్టు సీఎం స్పష్టం చేశారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో దాదాపు 70శాతానికి పైగా గిరిజన గ్రామాలు ఉన్నాయన్నారు. వరదల కారణంగా వారి జీవనోపాధి దెబ్బతిందని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకనే ప్రత్యేకంగా ఈ రూ.5వేలు సహాయం అందించాలని అధికారులకు సీఎం సూచించారు. మానవతా దృక్పథంతో గిరిజనులను ఆదుకోవాల్సి ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.

పరిహారంతో పాటు ఉచితంగా విత్తనాలు కూడా..

ముంపునకు గురైన గ్రామాలకే కాకుండా వరదల కారణంగా సంబంధాలు తెగిపోయి ఇబ్బందులు పడుతున్న గ్రామాలకూ నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిహారం మాత్రమే కాకుండా ఉచితంగా విత్తనాలను కూడా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకోసం సేకరించిన భూముల్లో సాగుచేసిన పంటలు కూడా వరదల కారణంగా దెబ్బతింటే.. అక్కడున్న వారికీ పరిహారంతో పాటు సబ్సిడీపై విత్తనాలు ఇవ్వనున్నట్టు చెప్పారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో ఏటీసీ టవర్ భవనంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎంలు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్లనాని, మంత్రులు కన్నబాబు, విశ్వరూప్, అనిల్‌కుమార్ యాదవ్, రంగనాథరాజు, ఎంపీ మార్గాని భరత్, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, ధనలక్ష్మి, బాలరాజు, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న

ప్రదానం చేశారు. ప్రణబ్‌తో పాటు సరస్వతి శిశు మందిర్ వ్యవస్థాపకుడు దివంగత శ్రీ నానాజీ దేశ్‌ముఖ్, సంగీత విద్వాంసుడు శ్రీ భూపేన్ హజారికాకు ఈ ఏడాది జనవరిలో రాష్ట్రపతి రామ్‌నాథ్ భారతరత్న అవార్డును ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రణబ్ ముఖర్జీ, భూపేన్ హజారికా తరపున ఆయన కుమారుడు తేజ్ హజారికా, నానాజీ దేశ్‌ముఖ్ తరపున దీన్‌దయాళ్ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్ వీరేంద్రజిత్ సింగ్ భారతరత్న అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. భారతరత్న అవార్డు పొందిన రాష్ట్రపతులు రాజేంద్రప్రసాద్, సర్వేపల్లి రాధాక ృష్ణన్, జాకీర్ హుస్సేన్, వీవీ గిరి సరసన ప్రణబ్ ముఖర్జీ కూడా చేరారు.

ప్రణబ్ ముఖర్జీ..

ప్రణబ్ ముఖర్జీ 1935 డిసెంబర్ 11న పశ్చిమ బెంగాల్‌లో జన్మించారు. ఎంఏ, ఎల్ఎల్‌బీ చదివారు. కలకత్తాలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో కొంతకాలం పాటు అప్పర్ డివిజన్ క్లర్క్‌గా పనిచేశారు. 1963లో లెక్చరర్‌గా పనిచేశారు. రాజకీయాల్లోకి రాకమునుపు జర్నలిస్టుగానూ విధులు నిర్వర్తించారు. 1969లో రాజకీయ అరంగేట్రం చేశారు. మిడ్నపూర్ ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థి వీకే క ృష్ణమీనన్ తరపున ప్రచారం చేస్తూ నాటి ప్రధాని ఇందిరా గాంధీ ద ృష్టిలో పడ్డారు. ప్రణబ్‌ను పార్టీలోకి ఆహ్వానించిన ఇందిర... 1969 జూలైలో ఆయనను రాజ్యసభకు పంపించారు. 1973లో ఇందిర మంత్రివర్గంలో చేరారు. 1984లో ఇందిర హత్యానంతరం.. అనుభవం లేని రాజీవ్‌గాంధీ కంటే తానే ఇందిరకు అసలైన వారసుడినని ప్రణబ్ భావించారు. అయితే ప్రధాని పదవి రాజీవ్‌కు దక్కడంతో.. రాష్ట్రీయ సమాజ్‌వాదీ కాంగ్రెస్ పేరిట ప్రణబ్ వేరే పార్టీ స్థాపించారు. 1989లో దిగివచ్చి తిరిగి కాంగ్రెస్‌లో విలీనం చేశారు. 1991లో రాజీవ్‌గాంధీ హత్యానంతరం ప్రధాని పదవి చేపట్టిన పీవీ నరసింహారావు.. ప్రణబ్‌ముఖర్జీని ప్రణాళికా సంఘం అధ్యక్షుడిగా, 1995లో విదేశాంగ మంత్రిగా నియమించారు. 1998లో సోనియా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడంలో ప్రణబ్ కీలకంగా వ్యవహరించారు. 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రణబ్ తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2012లో రాజీనామా చేసేవరకు మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో నంబర్-2గా ఉన్నారు. 2012-17 వరకు భారత రాష్ట్రపతిగా సేవలందించారు.

# జగన్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

అంత ప్రమాదంకరం కూడా అని ఆమె పేర్కొన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యారాలు, విద్యార్థినులపై ర్యాగింగ్, మహిళలకు గృహ హింసలు తదితర అక్రమాలు జరిగినప్పుడు మహిళలు ధైర్యంగా మహిళా మిత్ర, సైబర్ మిత్ర నెంబర్లైన 100, 181, 112లకు పోన్ చేసినా సరే లేదా మెసేజ్ పెట్టినా సరే వెంటనే పోలీసులు హాజరై తగిన రక్షణ చర్యలు చేపట్టగలరని తెలియజేశారు.

అనంతరం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి టి. వనిత మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడకం కేవలం విజ్ఞాన సంపాదన కోసమే వాడుకోవాలని, సోసల్ మీడియాలో మీ ఫోటోలు పెట్టడం, అసభ్యకర మెసేజ్‌లు పెట్టడం మీ కొంప ముంచుతాయని ఆమె హితవు పలికారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, అనవసరంగా సెల్‌ఫోన్ వాడకం తగ్గించేటట్లు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు జాగ్రత్త సూచించారు. అనంతరం పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు గౌతమ్ సవాంగ్, తదితరులు ప్రసంగించారు. ఈ మహిళల అవగాహన కార్యక్రమంలో ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రసాద రెడ్డి, వాసవి క్లబ్ ప్రతినిధి వల్లీ, విశాఖ రేంజ్ డిఐజి ఎల్‌కేవి రంగారావు, విశాఖ రూరల్ ఎస్పీ అట్టాడ బాబూజీ, విజయనగరం ఎస్పీ రాజకుమారి, శ్రీకాకుళం ఎస్పీ అమ్మిరెడ్డి, ఐఎఎస్ అధికారిణి ప్రతిష్ట తదితరులు పాల్గొన్నారు.

## జూడాలపై దాడిని ఖండిస్తున్నాం

రాష్టంలో ఎన్ఎంసి బిల్లును వ్యతిరేకిస్తూ రాష్టంలో జూనియర్ డాక్టర్లు తలపెట్టిన సమ్మెకు పోలీసులు వైద్యులపై చేయిచేసుకోవడాన్ని ఖండిస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి సుచరిత అన్నారు. ఈ విషయమై వైద్యులు రాష్టంలో ధర్నాలు, ర్యాలీలు చేయదలచుకుంటే ముందుగా అనుమతి తీసుకోవాలని ఏపీ హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. శాంతియుతంగా చేపట్టే నిరసనలకు ప్రభుత్వం అనుమతిస్తుందని చెప్పారు. నిరసనల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎంఎన్‌సీ బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం విజయవాడలో జరిగిన ధర్నాలో జూనియర్ డాక్టర్లపై పోలీసులు చేయిచేసుకోవడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఆ ఘటనపై ఇప్పటికే విచారణకు ఆదేశించామని చెప్పారు. జూనియర్ డాక్టర్లు తమ హక్కుల కోసం ధర్నాలు చేసుకోవచ్చన్నారు.

### పోలీసులు పొరపాటు చేసినట్లే కనిపిస్తోంది: డీజీపీ

విజయవాడలో జూనియర్ డాక్టర్లపై పోలీసుల దాడి అనుకోకుండా జరిగిన సంఘటన అని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. దానికి సంబంధించిన దృశ్యాలు చూస్తుంటే పోలీసులు పొరపాటు చేసినట్లే కనిపిస్తోందన్నారు. విజయవాడలో దాడి ఘటనపై విచారణకు ఆదేశించామని సవాంగ్ వివరించారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పరిస్థితి అదుపులో ఉందని డీజీపీ చెప్పారు. మావోయిస్టులు ప్రజల్లో ఉనికి కోసం పాకులాడుతున్నారని.. అందుకే హింసకు మార్గాలు వెతుకుతున్నారని ఆయన విమర్శించారు. కళాశాలల్లో విద్యార్థినుల రక్షణకు వర్చువల్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ తెలిపారు.

# సంఝౌతా ఎక్స్‌ప్రెస్ రద్దు

వైపు సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు పాకిస్థాన్ రైల్వే మంత్రి షేక్ రషీద్ తెలపడం గమనార్హం. కాగా.. ఈ వార్తలపై భారత రైల్వే అధికారి దీపక్ కుమార్ స్పందించారు. పాక్ సిబ్బంది కారణంగా సంఝౌతా ఎక్స్‌ప్రెస్ కొంతసేపు నిలిచిపోయిన మాట వాస్తవమేనని, ప్రస్తుతం రైలు సర్వీసు కొనసాగుతోందని చెప్పారు. రైలు రద్దయిందని చెప్పడం సరికాదని, దీనిపై పాక్ అధికారులు కావాలనే సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

1971లో ఇండియా, పాకిస్థాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత సిమ్లా ఒప్పందంలో భాగంగా ఈ సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. సంఝౌతా అంటే ఒప్పందం అని అర్థం. 1976, జులై 22న రెండు దేశాల మధ్య ఈ రైలు సర్వీసును ప్రవేశపెట్టారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

ప్రకాశం జిల్లా మొదటి స్థానంలో ఉండగా, పశ్చిమ గోదావరి జిల్లా చివరి స్థానంలో నిలిచింది. జవాబు పత్రాల పునఃపరిశీలన, డూప్లికేట్ సర్టిఫికేట్లు పొందే సదుపాయం ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ కమిటీ కల్పిస్తుందని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. వీటికి నిర్ణీత రుసుం ద్వారా ఏపీ ఆన్ లైన్ ద్వారా పొందవచ్చని తెలిపారు. 9.8.2019 నుంచి 20.08.19 వరకు ఫీజ్ చెల్లింపులకు చివరి తేదీగా పేర్కొన్నారు. పూర్తి వివరాలు www.apopenschool.orgలో చూడవచ్చు.

# నిరాయుధీకరణ ద్వారానే ప్రపంచ శాంతి

## గీతం జాతీయ సదస్సులో ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్



సాగర్‌నగర్ : అభివృద్ధి కార్యక్రమాల కంటే ఆయుధ సామగ్రి కొనుగోలుకు, అణ్వస్త్రాలకు ప్రపంచ దేశాలు ఎక్కువ నిధులను కేటాయిస్తున్నాయని దీనివల్ల ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతుందని నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్స్‌లర్, గాంధీ సెంటర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి.బాల మోహన్ దాస్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆధ్వర్యంలో 21వ శతాబ్ధలో ప్రపంచ శాంతి-గాంధీమార్గం అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సును గురువారం ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ప్రపంచంలోని 20 దేశాలలో నేడు అణ్వస్త్రాలు ఉన్నాయని, సిరియా, ఆఫ్ఘనిస్తాన్ వంటి పలు దేశాలలో ప్రస్తుతం 40 యుద్ధాలు నిత్యం ఏదోవిధంగా కొనసాగుతున్నాయన్నారు.

శాంతియుత మార్గంలో పరిష్కరించుకోగలిగిన సమస్యలకు సహితం యుద్ధం ద్వారా సాధించాలను కోవడం విచారకరమన్నారు. సాధారణ పౌరుడు కూడా అసాధారణ వ్యక్తిగా ఎలా మార్గదర్శకం చేయవచ్చో గాంధీమహత్ముడు స్వాతంత్ర్య ఉద్యమ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. మానవత్వం, అహింస, సహనం, సత్యమార్గం వంటివి గాంధీ నుంచి ప్రపంచ దేశాలు తెలుసుకోవలసిన సాధనా మార్గాలన్నారు. వ్యక్తులు, సమాజం, దేశం వీటిని పాటించడం ద్వారా శాంతి స్థాపన జరుగుతుందన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గాంధీ 150వ జయంతి ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న నేపద్యంలో గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ద్వారా గాంధీ మార్గాన్ని తెలిపే 150 కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని మాట్లాడుతూ వ్యక్తులు, సమూహాలు, రాష్ట్రాలు, దేశాల మధ్య ఘర్షణలు, యుద్ధాలు 21వ శతాబ్ధలో నివారించాలంటే గాంధీ తత్వం అలవరచుకోవాలన్నారు. యుద్దాలలో విజయం సాధించిన వారిని హీరోలుగా చిత్రీకరించినట్లే శాంతి స్థాపకులను గుర్తించే రోజురావాలన్నారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన పరిశోధకులు, గాంధేయి వాదులు, విద్యార్థులు పాల్గొన్నారు. సామాజిక శాస్త్రాల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.ఎస్. శశికల సంధానకర్త వ్యవహరించారు.

# సత్యపవన్‌కు గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్ : భారత దేశంలో ఇస్లామిక్ బ్యాంకింగ్ భవిష్య అవకాశాలపై జరిపిన పరిశోధనలకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆర్.సత్య పవన్ కుమార్ కు పిహెచ్‌డి అవార్డు ప్రకటించింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సినియర్ ప్రొఫెసర్ పి.షీలా పర్యవేక్షణలో ఈ అధ్యాయనం జరిగిపినట్లు డాక్టర్ సత్య పవన్ కుమార్ తెలిపారు. బహ్రెయిన్ లోని ఇస్లామిక్ బ్యాంకు కార్యకలాపాల ఆధారంగా భారతదేశంలో వాటి అవసరంపై విశ్లేషణాత్మక అధ్యయనం జరిపినట్లు ఆయన వెల్లడించారు. దేశ ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడానికి, సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించడానికి ఇస్లామిక్ బ్యాంకులు దోహద పడతాయన్నారు. దేశంలోని అన్ని సామాజిక వర్గాలు ఇస్లామిక్ బ్యాంకుల నుంచి ప్రయోజనం పొందవచ్చును అని తెలిపారు.

## ఎన్ఎంసీ రద్దు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా వైద్యుల సమ్మెబాట

హైదరాబాద్: దిల్లీలో ఎవరో కూర్చుని ఇక్కడ వైద్య వ్యవస్థను నియంత్రించడం సరికాదని తెజస అధ్యక్షుడు కోదండరామ్ పేర్కొన్నారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద వైద్యులు చేపట్టిన వైద్య గర్జనకు తెలంగాణ జనసమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ.. గతంలో ఎన్ఎంసీ బిల్లు చట్టం కాకుండా అడ్డుకున్నామని చెప్పారు. ఇప్పుడు దాన్ని మార్చే వరకు ఊరుకోబోమని స్పష్టంచేశారు. వైద్య విధానం రాష్ట్రం పరిధి నుంచి కేంద్రం పరిధిలోకి తీసుకునేందుకే ఈ బిల్లు తీసుకొస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రవేశపెట్టిన ఎన్ఎంసీ బిల్లును సినీనటులు జీవిత, రాజశేఖర్ దంపతులు తప్పుబట్టారు. ప్రధాని నరేంద్ర మోదీకి వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జూడాల మహా గర్జనలో రాజశేఖర్ మాట్లాడుతూ... ఎగ్జిట్ పరీక్ష పెట్టడం దారుణమన్నారు.

# 10వ సినీ సంగీత విభావరి

## పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి అవంతి శ్రీనివాస్



విశాఖపట్నం : ఈ నెల 10వ జరిగే సినీ సంగీత విభావరిని విజయవంతం చేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.

ప్రఖ్యాత సినీ నేపథ్య గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేరుతో నెలకొల్పిన ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్టు మేడలో చేరిన చిలకమ్మ శీర్షిక నిర్వహిస్తున్న సంగీత విభావరికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎంవిపి కాలనీలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి అవంతి శ్రీనివాస్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు ఎం.రమణి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సినీ సంగీత విభావరిలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఖ్యాతి గాంచిన గాయనీ గాయకులతో కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈసందర్భంగా ప్రముఖ వాద్యకళాకారులు ఎలిశెట్టి రామ్మోహన్ (గరివిడి) ను సత్కరిస్తామన్నారు. కార్యక్రమానికి వివిఎంఆర్ డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, ఎయు రిజిస్ట్రారు వి.కృష్ణమోహన్ తదితరులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో వైకాపా ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు, వికసం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ప్రముఖ రచయిత్రి డా॥ జాలాది విజయ, విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాసరావు



విశాఖపట్నం : క్రీడాకారులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసులు శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కామన్ వెల్త్-2018 ఆస్ట్రేలియాలో జరిగిన షటిల్ బ్యాట్మింటన్ గోల్డ్ డబుల్స్ లోవిన్నర్స్ గా నిలిచిన ఆర్. సాత్వీక్ ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సయిద్ అంతర్జాతీయ టోర్నమెంట్ డబుల్స్ లో సిల్వర్ మెడల్ సాధించారని, వియాత్నం ఛాలెంజ్ -2017 డబుల్స్ లో విన్నర్ గా నిలిచినట్లు చెప్పారు. బంగ్లాదేశ్ చాలెంజ్-2017 డబుల్స్ లో విన్నర్స్, మిక్స్ డ్ డబుల్స్ లో రన్నర్స్ గాను, టాటా అంతర్జాతీయ ఓపెన్ చాలెంజ్-2017 మెన్స్ డబుల్స్ లో విన్నర్ గా నిలిచారని, మరిన్ని టోర్నీలలో గెలుపొందినట్లు పేర్కొన్నారు. సాత్వీక్ వయసు -18 సంవత్సరాలు, ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్నాడని, తూర్పు గోదావరి జిల్లా అమలాపురంనకు చెందిన ఈయనకు అమలాపురంలో ఉడెన్ కోర్టు కావాలని సాత్వీక్ మంత్రిని కోరగా ఉడెన్ కోర్టు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని గోపి చంద్ వద్ద శిక్షణ తీసుకుంటున్నట్లు సాత్విక్ తెలిపారు. మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారిణి జూన్ జాలియట్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న సెంట్రల్ స్టీల్ మినిస్టర్



సింహాచలం :శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామివారిని సెంట్రల్ స్టీల్ మినిస్టర్ ఫగ్గన్ సింఘ్. కులస్తే గురువారం నాడు దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చక స్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేసారు . అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఈ ఓ కె. రామచంద్ర మోహన్ స్వామివారిచిత్రపటం ప్రసాదములు అందజేశారు.

# అవంతీలో విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసం తరగతులు

భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో 2019-2020 లో ప్రవేశించిన మొదటి సంవత్సర ఇంజినీరింగ్ విద్యార్థులకు శారదా పీటం స్వామీ జీ స్వయం వేద్యానంద చేత మానసిక వ్యక్తిత్య వికాసం తరగతులు నిర్వహించారు.నూతనంగా ప్రేవేశించిన విద్యార్థులు ఏవిధంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపపొందించు కోవాలని, అలాగే బావవ్యక్తికరణ, తోటి విద్యార్థులతో స్నేహసంభందాలు,సామూహిక ప్రవర్తన ఏర్పరచుకొనుటలో వివిధ సోపానాలు తెలియజేశారు. మన మేదా సంపంత్తి దనిక దేశాలకు దనం కోసం తరలి పోతున్నారని ఆంధుకు కారణం సాంకేతిక విధ్యలో విలువలు లోపమని అన్నారు. దానికోసం విలువులతో కూడిన విద్య తగిన సోపానాలు తెలియజేశారు. బారత దేశ స్వాతంత్ర సమరయోధులు దేశంకోసం సర్వస్వాన్ని త్యాగం చేసారని మనం మన మేధా సంపదను దేశం కోసం త్యాగం చేయాలని తెలిపారు,విజయ సాదనకు జ్ఞాన సముపార్జనకు ఈర్ష్య నిరుత్సాహం విడనాడాలని తెలియజేసారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్ పాల్ ఎస్.ఎన్.వి. గణేష్ మాట్లాడుతూ నూతన విద్యార్థులకు భయం అందోళన తొలగించుటకు మరియు సాంకేతిక విద్య పై అవగాహన కలిపించుటకు ఇలాంటి తరగతులు చాలా అవసరమని తెలియజేసారు.మొదటి సంవత్సరం విద్యార్థులను పర్యాటక శాఖ మంత్రి మరియు అవంతీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి.శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ యం. ప్రియాంక,మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్ ,డైరెక్టర్స్ ఎ.చంద్రశేఖర్,ఎస్.రాఘవరావు లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# 35వ వార్డులో కె కె రాజు పర్యటన



విశాఖపట్నం : గురువారం ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు 35 వార్డు లో పర్యటించారు. తిక్కవానిపాలెం కోలని ఏరియాలో అంగనవాడి భవనం మరియు కొత్తగా నిర్మించిన రక్షణ గోడను సందర్శించారు విశాఖ . ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడలు నిర్మాణానికి ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రజలందరికీ రక్షణ కల్పిస్తామని అన్నారు. 35 వార్డు అధ్యక్షులు కటుమూరి సతీష్, వై.సిద్దార్థ రాజు, కె.చిన్నా, బి.గోవింద్, శంకర్, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యానికి పెద్దపీట

- డీ వార్మింగ్ డే మాత్రలు పంపిణీ
- రహదారులు భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణ దాస్



శ్రీకాకుళం : ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక టీపీఎంసి హైస్కూల్‌లో డీ వార్మింగ్ డే కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం లేని నాడు అంతా నిరుపయోగమేనని అన్నారు. ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా విద్యను ప్రోత్సహిస్తున్నదన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా పిల్లలకు డీ వార్మింగ్ మాత్రలు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. నులి పురుగుల వలన పిల్లలు బలహీనంగా తయారు అవుతారని, వారిలో ఎదుగుదల తగ్గుతుందని చెప్పారు. డీ వార్మింగ్ మాత్రలను వేసుకోవడం ద్వారా పిల్లలలో రక్త హీనత తొలగిపోతుందని, తద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందని చెప్పారు. గురువారం పాఠశాలకు రాని వారికి తిరిగి 16వ తేదీన మాత్రలు వేయడం జరుగుతుందని, జిల్లాలోని పిల్లలందరికీ డీ వార్మింగ్ మాత్రలు వేయడము జరుగుతుందని అన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎం.చెంచయ్య మాట్లాడుతూ, గురువారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. నులి పురుగులు శరీరంలోని రక్తాన్ని పీల్చి వేస్తాయని, అందువలన రక్తహీనత సంభవిస్తుందని చెప్పారు. ముఖ్యంగా పిల్లలలో నులిపురుగులు ఎక్కువగా వుంటాయని చెప్పారు. దీనికి బహిరంగ మల విసర్జన ఒక కారణమని తెలిపారు. ప్రభుత్వం బహిరంగ మల విసర్జనను నిర్మూలించడానికి ఒ.డి.ఎఫ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పరిశుభ్రత పాటించడం ద్వారా అనారోగ్యానికి దూరం కావచ్చునని చెప్పారు. చేతులను భోజనానికి ముందర, మల విసర్జన అనంతరం తప్పని సరిగా శుభ్రంగా కడుగుకోవాలని చెప్పారు. ఇందు నిమిత్తం పాఠశాలలలో (హేండ్ వాష్) చేతులు పరిశుభ్రత దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కలిగించడం జరుగుతున్నదని చెప్పారు. అనంతరం విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా విద్యార్థులకు (ఆల్బెండజోల్ -400 మి.(గ్రా.)మాత్రలు వేశారు.

ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ ఛైర్ పెర్సన్ ఎం. వి. పద్మావతి రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ మెండ ప్రవీణ్, డా. కృష్ణ మోహన్, డిప్యూటీ డి. .ఈ. ఓ. పగడాలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెండ చంద్ర శేఖర్, మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల బతుకు మారడంలేదు



పాడేరు : ఏజెన్సీలో గల హుకుంపేట మండలము తీగలవలస పంచాయితీ మారుమూల కిన్నెరలోవ గ్రామ పిటిజి గిరిజనుడు కీల్లోబాబురావు తీవ్ర జ్వరంతో బాధపడుతుంటే వారి కుటుంబం 8 కి.మీ మాంచంలో మోసుకుని వచ్చి మెయిన్ రోడ్ కు తెచ్చిన తర్వాత మరో 10 కి.మీ.దూరమైన హుకుంపేట మండల కేంద్రంలో గలా హస్పిటల్ కు ఆటోలో గ్రామస్తులు పంపించడమైనది. వర్షనికి రోడ్డు సదుపాయాలు లేని కారణంగా గిరిజనులు నరకయాతన పడుతున్నారు.కాంగ్రెస్,బీజేపీ, టీడీపీ, ఇప్పుడు వైసీపి కు ఓటు వేసిన గిరిజనుల కు బతుకు మరడంలేదు.

# పీఎం పాలెం సీఐగా ఆర్ వి ఆర్ కె చౌదరి



మధురవాడ : పోతినమల్లయ్య పాలెం సీఐగా ఆర్ వి ఆర్ కే చౌదరి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసిన పి న వార్య నా రా య ౦ ణ బదిలీపై గాజువాక క్రైమ్ కువెళ్లారు, ఈ సందర్భంగా సీఐ చౌదరి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈ ప్రాంత ప్రజలతో కలిసి స్నేహపూర్వక పోలీసింగ్ చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం
(టెలిఫోన్ : 0891 2816350, 6366, ఫ్యాక్స్ :0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నం.:RPYP/SER/18-19/352

1. 1 సంవత్సర కాలానికి ND(V) వద్ద PMO డిపార్ట్‌మెంట్‌లో డాక్‌యార్డ్ డిస్పెన్సరీ కొరకు 01 నం. ఆఫీసు అసిస్టెంట్ (మెడికల్ రికార్డ్ / స్టాటిస్టిక్స్) / క్లర్క్ సేవలలోనికి తీసుకొనుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లను వెబ్ **"www.defproc.gov.in"** నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. **రూ.5,900/-** ఏదేని జాతీయ బ్యాంక్ నుండి తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ కూడా బయానా చెల్లింపు నిమిత్తం ఆఫ్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌తోపాటు జత చేయాలి.
3. ఆఫ్‌లైన్ సీల్డ్ టెండర్లు విశాఖపట్నం, నేవల్ డాక్‌యార్డ్, విజయనగర్ గేట్ వద్ద "MYP" అని మార్క్ చేసి ఉంచిన టెండరు బాక్స్‌లో ఉంచవలసి ఉంటుంది లేదా ఈ కార్యాలయానికి **14 ఆగస్టు 2019 (1200 గం.)** లోగా చేరునట్లుగా రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపవలెను.

DGM (RP)

DAVP/10702/11/0111/1920

# విజయభాను

## సంపాదకీయం

### కేంద్రం పోకడ ఏకపక్షం

లోక్‌సభ ఎన్నికల తరువాత జరిగిన మొదటి పార్లమెంటు సమావేశాలు ఉపయోగకరంగా జరిగాయనే మాట వినబడుతున్నది. ఒక కోణంలో గమనిస్తే అందులో వాస్తవం కూడా ఉన్నది. ఈ సమావేశాలలో దాదాపు 281 గంటల పాటు చర్చలు సాగాయి. గత 20 ఏండ్లలోనే ఇంతగా చర్చ లు సాగడం ఎక్కువగా చెప్పుకోవచ్చు. ఈ కొద్దికాలంలోనే అనేక బిల్లులు ఆమోదం పొందడం కూడా గత 67 ఏండ్లలో అత్యధికమని చెబుతున్నారు. పార్లమెంటులో మొత్తంగా 38 బిల్లులను ప్రవేశపెట్టారు. 28 బిల్లులను ఉభయసభలు ఆమోదిస్తే, ఒక లోక్‌సభ 36 బిల్లులను ఆమోదించింది. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే! పార్లమెంటు పనితీరును ఎన్ని బిల్లులు ఆమోదించిందనే కొలబద్ధతోనే పరీక్షించడం సరైనది కాదు. ప్రజా సంక్షేమానికి సంబంధించి గంటలు కాదుగదా రోజుల తరబడి చర్చించి ఒక్క బిల్లును కూడా ఆమోదించకపోవచ్చు. నిరంకుశ వ్యవస్థలలో నిర్ణయాలు వేగంగా తీసుకోవడం పరిపాటి. కొన్నేండ్లుగా పార్లమెంటులో నిర్మాణాత్మక చర్చలకు బదులు కాలయాపన సాగుతున్నది. అనవసర చర్చల వల్ల సమయం వృథా కావడం వాంఛనీయం కాదు. కానీ పార్లమెంటు తీసుకున్న నిర్ణయాలు ఎటువంటివి, చర్చలు ఎంత అర్థవంతంగా సాగాయి, ప్రజాస్వామిక పాలన సాగుతున్నదా లేదా అనేవి మాత్రమే పార్లమెంటు స్వభావానికి, మన ప్రజాస్వామిక వ్యవస్థ ఫలవంతానికి కొలమానాలుగా నిలుస్తాయి. ఎన్ని బిల్లులను ఉభయసభలు ఆమోదించాయి, ఎంత తొందరగా చట్టాలుగా మారాయనేది ప్రధానం కాదు. పార్లమెంటులో అన్ని బిల్లులను కూలంకషంగా చర్చించే అవకాశం ఉండదు. అవసరమైన సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి పరిశీలించడం కూడా సాధ్యపడదు. అందువల్ల బిల్లులను స్థాయీ సంఘాలకు, సెలెక్ట్ కమిటీలకు పంపిస్తారు. కానీ ప్రతిపక్షాలు ఎంత కోరినప్పటికీ, వివాదాస్పద బిల్లులను కమిటీలకు పంపించకపోవడం మోదీ ప్రభుత్వం ఏకపక్ష వ్యవహార సరళిని సూచిస్తున్నది. వివాదాస్పద బిల్లులను ప్రజాస్వామిక సంప్రదాయాలకు విరుద్ధంగా హడావుడిగా ఆమోదింపజేసుకున్నది చాలక కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తీరును తప్పుపట్టడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. మోదీ రెండవసారి ప్రధాని అయిన తరువాత పార్లమెంటు మొదటి సమావేశాల సందర్భంగా కేంద్రం పోకడ ఏకపక్షంగా మారినట్టు ఆరోపణలు వస్తున్నాయి. మొదట్లో సహకార సమాఖ్య విధానానికి మద్దతుదారుగా మాట్లాడిన ప్రధాని మోదీ ఇటీవల మాత్రం రాష్ట్రాల అధికారాలను హరించే చట్టాలు తెచ్చారు. కొన్ని బిల్లులైతే ప్రజాస్వామ్య వ్యతిరేకమైనవిగా విమర్శలకు గురయ్యాయి. వీటిపై చర్చకు తగినంత వ్యవధి తీసుకోకుండా హడావుడిగా ఆమోదింపజేసుకోవడం తప్పుడు సంకేతాలనిస్తున్నది. జాతీయ భద్రతా సంస్థకు (ఎన్ఐఏ) మరిన్ని కోరలు ఇచ్చే బిల్లును రెండు రోజుల వ్యవధిలోనే ఉభయసభలు ఆమోదించా యి. దీనివల్ల రాష్ట్రాల పరిధిలోని అంశాలపై దర్యాప్తు అధికారం కేంద్ర సంస్థకు లభిస్తున్నది. రాష్ట్రాల పరిధిలోకి చొచ్చుకుపోవడం సమాఖ్య సూత్రానికి విరుద్ధమని ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాయి. వ్యక్తులను ఉగ్రవాదులుగా గుర్తించడానికి అవకాశం కల్పిస్తున్న చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టసవరణ కూడా ఇదే విధం గా అతివేగంగా వారం రోజులలో జరిగింది. ఇది పౌరహక్కులకు సంబంధించిన అంశమే కాకుం డా రాష్ట్రాల అధికారాలను హరించేది. సమాచార హక్కు చట్టసవరణ కూడా ఏ కోణంలో చూసినా అభ్యంతరకరమైనదే. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే కాకుండా, రాష్ట్రాలపై పెత్తనానికి అవకాశం కల్పిస్తున్నది. జీతభత్యాలను, పదవీ కాలా న్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ద్వారా సమాచార కమిషన్‌ను తమ చెప్పుచేతల్లోకి తెచ్చుకోవ డం అప్రజాస్వామికం. ఈ చట్టం ద్వారా రాష్ట్ర స్థాయి అధికారులపై కూడా కేంద్ర నియంత్రణ ఏర్పడుతున్నది. ఇది రాష్ట్రాల హక్కులను తుంచేయడమే కాదు, ఇతర పార్టీలున్న ప్రభుత్వాలను వేధించడానికి దారితీస్తుంది. పార్లమెంటులో అన్ని బిల్లులను కూలంకషంగా చర్చించే అవకాశం ఉండదు. అవసరమైన సం బంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి పరిశీలించడం కూడా సాధ్యపడదు. అందువల్ల బిల్లులను స్థాయీ సంఘాలకు, సెలెక్ట్ కమిటీలకు పంపిస్తారు. కానీ ప్రతిపక్షాలు ఎంత కోరినప్పటి కీ, వివాదాస్పద బిల్లులను కమిటీలకు పంపించకపోవడం మోదీ ప్రభుత్వం ఏకపక్ష వ్యవహార సరళిని సూచిస్తున్నది. వివాదాస్పద బిల్లులను ప్రజాస్వామిక సంప్రదాయాలకు విరుద్ధంగా హడావుడిగా ఆమోదింపజేసుకున్నది చాలక కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తీరును తప్పుపట్టడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. తెలంగాణ ఒకప్పుడు రాష్ట్రంగానే ఉండేది. ప్రజల అభీష్టానికి విరుద్ధంగా మరో రాష్ట్రంతో కలిపారు. రాష్ట్ర సాధన డిమాండ్ ఎంతోకాలంగా రగులుతున్నది. 1969లో ప్రజలు ఉద్యమించినప్పుడు కేంద్రం అనేక మందిని కాల్చివేసి నిర్దాక్షిణ్యంగా అణిచివేసింది.

## వరద బాధితులను అన్ని విధాలా అదుకుంటాం

### ముఖ్యమంత్రి జగన్



రాజమహేంద్రవరం : వరద బాధితులను అన్నివిధాల ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి వరద ప్రాంతాలలో ఎలికాప్టర్ ద్వారా పరిశీలించిన అనంతరం రాజమహేంద్రవరం విమానాశ్రయంనకు విచ్చేశారు.విమానాశ్రయం డైరెక్టర్ కార్యలయం కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిలు,మంత్రులు,శాసనసభ్యుల తో వరద పై సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరదల వల్ల దెబ్బతిన్న ఇండ్లకు 5 వేలు రూపాయలు,25 కేజీల బియ్యం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పంట నష్టపోయిన రైతులకు నిబంధనల మేరకు పరిహారం చెల్లింపునకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు కూడా అందించే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి.సుబోసు చంద్ర బోస్,ఉపముఖ్యమంత్రి ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల.నాని, జలవనరు శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్,హౌసింగ్ శాఖమంత్రి చేరువాడ రంగనాథ రాజు, రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి .రాజా, కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి, రంపచోడవరం శాసనసభ్యులు ఆవులపల్లి. ధనలక్ష్మి, తనుకు శాసనసభ్యులు కారుమూరి. నాగేశ్వరరావు, పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు కొట్టు సత్యనారాయణ తూర్పు కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి, పశ్చిమగోదావరి కలెక్టర్ ఆర్.ముత్యాల రాజు, జాయింట్ కలెక్టర్లు లక్ష్మీ శ, వేణుగోపాల్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సుమిత్ కుమార్ గాంధీ, ఐ.టి.డి.ఎ-పి.ఓ నిశాంత్ కుమార్, సబ్-కలెక్టర్ వి.మహేష్ కుమార్,ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఎమ్.రాజ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల ఫలితాలు విడుదల



కంచరపాలెం : పాత ఐ.టి.ఐ జక్షన్ వద్ద కాయిత పైడయ్య కల్యాణ మండపంలో జోన్-4 విశాఖ ఉత్తర నియోజకవర్గం మరియు పశ్చిమ నియోజకవర్గం సంబంధించిన వార్డు వాలంటరీగా ఎంపిక అయినవారి ఫలితాలును రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు యువజన శాఖా మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా రిలీజ్ చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి చెర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్ , విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళా విజయప్రసాద్ కోలా గురువులు గారు, జోన్-4 కమిషనర్, జి.వి.యం.సి. అధికారులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు వాలంటీర్లు సేవాభావంతో విధులు నిర్వర్తించాలి

- దక్షిణ నియోజకవర్గం వార్డు వాలంటీర్లకు నియామక పత్రాల పంపిణీ
- 995 మంది వార్డు వాలంటీర్లు ఎంపిక
- రాష్ట్రంలో 4 లక్షల మంది వార్డు/విలేజ్ వాలంటీర్లు ఎంపిక
- రాష్ట్ర ప్రభుత్వ వినూత్న కార్యక్రమం
- స్వచ్ఛంద సేవకులుగా ముందుకురావడం అభినందనీయం
- త్వరలో వార్డు/ గ్రామ సచివాలయాలకు సిబ్బంది ఎంపికకు ప్రవేశపరీక్ష
- ప్రతిభ ఆధారంగా, అవినీతిరహితంగా ఎంపిక
- నవరత్నాల అమలుతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయం
- బడుగు, బలహీన, మహిళాభ్యుదయం లక్ష్యంగా ముందుకు
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సంక్షేమశాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం :- వార్డు వాలంటీర్లు సేవాభావంతో విధులు నిర్వర్తించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సంక్షేమశాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్దానిక సైలాడ పైడితల్లి నాయుడు కళ్యాణ మండపంలో గురువారం దక్షిణ నియోజకవర్గం వార్డు వాలంటీర్ల ఎంపిక పత్రాలను అందజేశారు. మొత్తం నియోజకవర్గం పరిధిలో 995 మంది వాలంటీర్లు ఎంపిక అయ్యారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వార్డు, గ్రామ వాలంటీర్లను ఎంపికచేసి ప్రజల వద్దకే రాష్ట్ర అభివృద్ధి-సంక్షేమ ఫలాలు చేరవేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహనరెడ్డి లక్ష్యంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వినూత్న కార్యక్రమం పట్ల యువత ఆసక్తి చూపుతున్నట్లు వివరించారు. ఒకరకంగా నిరుద్యో నిర్మూలన - మరో ప్రక్క స్వచ్ఛంద సేవలక్ష్యంగా ఉన్నత విద్యావంతులైన యువకులు, యువతులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామ-వార్డు సచివాలయ సిబ్బంది ఎంపిక పారదర్శకంగా, అవినీతిరహితంగా జరుగుతుందని పేర్కొన్నారు. నవరత్నాల అమలులో జగన్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులవుతారని అభిలషించారు. బడుగు, బలహీన, మహిళాభ్యుదయం లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

కార్యక్రమానికి అధ్యక్షవహించిన వి.యమ్.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ పాదయాత్రలోని అనుభవాలు, ఇచ్చిన హామిలను నెరవేర్చడం లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి పథకాలు ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. వార్డు వాలంటీర్లకు ప్రజలకు సేవచేసే అవకాశం లభించడంతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంలో ప్రజలకు- ప్రభుత్వానికి వారధులుగా వ్యవహరించాలని కోరారు.కార్యక్రమంలో జివియంసి అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) ఆర్.సోమన్నారాయణ, జోనల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, మాజీ కార్పోరేటర్ గరికిన గౌరి, వై.యస్.ఆర్.సి.పి నాయకులు, ప్రతినిధులు హాజరైనారు.

అనంతరం మంత్రి వార్డు వాలంటీర్ల నియామక పత్రాలను ఎంపికైన వారికి అందజేశారు. తదుపరి వి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ వార్డు వాలంటీర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

## పాడిరైతు పిల్లలకు హెరిటేజ్ ఉపకార వేతనాలు



అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీకి పాలుపోసే పాడిరైతుల పిల్లలకు మండలంలో జంగులూరు గ్రామంలో గురువారం డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు ఉపకారవేతనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్దే లక్ష్యంగా డెయిరీ పనిచేస్తుందన్నారు . 10 వ తరగతిలో 90 శాతం పైన మార్కులు వచ్చిన ప్రతి పాడిరైతు పిల్లలకు 2000 రూ . చొప్పున ఉపకారవేతనాలను డెయిరీ ఇస్తుందన్నారు .

## తూర్పుగోదావరి జిల్లా రోజువారీ విద్యుత్ సరఫరా పరిస్థితి

### పర్యవేక్షక ఇంజనీరు సి హెచ్.సత్యనారాయణ రెడ్డి

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా రోజువారీ అనగా ది.07.08.2019 సాయంత్రం అనగా 6 గంటల నుండి ది.08.08.2019 సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా పరిస్థితి పై నివేదిక: జిల్లాలో ఎటువంటి అత్యవసర విద్యుత్ కోతలు లేవని సి హెచ్.సత్యనారాయణ రెడ్డి, పర్యవేక్షక ఇంజనీరు, ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం వారు తెలిపారు.

అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం గాలి, వర్షం కారణంగా ఒకటి 33 కెవి, ఆరు 11 కెవి పీడర్లు మీద లైను క్లియర్ లు తీసుకొని అత్యవసర మరమ్మతులు చేయడం జరిగినది.

33కెవి లైను మరమ్మతులు మరియు చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు జగ్గం పేట మండల పరిధిలో జగ్గం పేట, ఉప్పలపాడు, రాజపూడి, బొర్రంపాలెం, కాట్రావులపల్లి, కాకినాడ స్మార్ట్ సిటీ పనుల నిమిత్తం మరియు చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు కాకినాడ టౌన్ పరిధిలో మెయిన్ రోడ్, మసీదు సెంటర్, జిల్లా పరిషత్, అంబేద్కర్ భవన్, కచేరి పేట, పల్లంరాజు నగర్, సాంబమూర్తి నగర్, డెయిరీ ఫార్మ్ సెంటర్ మరియు అయోధ్యనగర్, ఈశ్వర్ నగర్, రాయుడుపాలెం, ఆంజనేయనగర్, ఐశ్వర్యనగర్,బాపన్నదొరకాననీ, పాత గైగోలుపాడు, కొత్త బ్రేకర్ ఏర్పాటు చేయుట మరియు చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు అనపర్తి మండల పరిధిలో దుప్పలపూడి, మహేంద్రవాడ, కొప్పవరం, లక్ష్మీనరసాపురం, వేములపల్లి, అనపర్తి మెయిన్ రోడ్, కెనాల్ రోడ్, రామవరం, రావులపాలెం మండల పరిధిలోని గోపాలపురం ఆర్.డబ్ల్యు.యస్ స్కీముకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడానికి కొత్త లైను వేయుట కొరకు రావులపాలెం మండల పరిధిలోని గోపాలపురం, ముమ్మిడివరపుపాడు, పల్లిపాలెం, చెట్ల కొమ్మలు తొలగించుట మరియు లైన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం రాజమండ్రి టౌన్ పరిధిలో నామవరం, ఏ-బ్లాక్, డి-బ్లాక్, శాటిలైట్ సిటీ మెయిన్ రోడ్, వెంకటేశ్వర దేవాలయం, సింగపూర్ సిటీ, అంకమ్మపుంతలలో లైను పనులు చేయడానికి 09.08.19 వ తేదీన ప్రణాళిక సిద్ధము చేయడమైనది. కావున విద్యుత్ అంతరాయము కలుగును. వినియోగదారులు సహకరించవలసినదిగా కోరడమైనది.

## ఐ-స్పార్క్ టీమ్‌కు జిల్లా ఎస్పీ అభినందన





విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో పగటి పూట 11 కేసుల్లో దొంగతనాలు చేసి తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు ముద్దాయిలను ఆత్యంత చాకచక్యంగా పట్టుకున్న నర్సీపట్నం సర్కిల్ పరిధిలో పోలీసులకు, చోడవరం పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన మర్డర్ కేసులో సమాచారం అందుకుని పోలీసులు అప్రమత్తమై ముద్దాయిని పట్టుకోవడం వలన మరొక ఇద్దరిని హత్యలను జరగకుండా ముద్దాయిని నిరోధించినందుకు గాను, నర్సీపట్నం టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఐ-స్పార్క్ టీమ్ సిబ్బంది ముగ్గురు గంజాయి ముద్దాయిలను పట్టుకున్నందుకు గాను మరియు నుర్మతి వద్ద, జి.మాడుగుల పోలీసు స్టేషన్ పరిధి వద్ద మరియు చీకుపనస వద్ద పెదబయలు మండలంలో మందుపాతరలను నిర్వీర్యం చేసినందుకు గాను విశాఖపట్నం జిల్లా బాంబ్ డిస్పోజల్ పోలీసు టీమ్ సభ్యులను జిల్లా ఎస్.పి., బాబూజి అట్టాడ ఐ.పి.ఎస్., వీరందరిని ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులను అందజేశారు.

**వారి వివరాలు..**

నర్సీపట్నం రూరల్ సర్కిల్: కె.అప్పలనాయుడు, సి.ఐ., నర్సీపట్నం రూరల్ సర్కిల్. బి.మధుసూధనరావు, ఎస్.ఐ., కోటఉరట్ల, వి.సత్యన్నారాయణ, ఎస్.ఐ., నాతవరం, జి.గోవిందరావు, హెచ్.సి, వి.సతీష్, పి.సి, పి.వెంకటరావు, పి.సి, వై.నరేష్, పి.సి., పి.భానుప్రకాష్, హెచ్.జి., వై.అర్.ఎస్.ఎమ్.రాజు, హెచ్.జి. చోడవరం పోలీసు స్టేషన్ పి.వి.వి.నరసింహరావు, సి.ఐ., చోడవరం రూరల్ సర్కిల్, వై.తారకేశ్వరరావు, ఎస్.ఐ., వి.మాడుగుల, లక్ష్మీనారాయణ, ఎస్.ఐ., చోడవరం, 4. రాము, హెచ్.సి., జి.మహేశ్. పి.సి., ఎమ్.సముద్రం , పి.సి, కె.ఎస్.ఆర్.రాజు, హెచ్.జి., నర్సీపట్నం టౌన్ ఐ.స్పార్క్ టీమ్ పి.రామకృష్ణ, హెచ్.సి., పి.బెన్నిబాబు, హెచ్.జి. బాంబ్ డిస్పోజల్ టీమ్ కె.ఎస్.ఎస్.ఆర్.కుమార్, ఏ.ఆర్.హెచ్.సి., సి.హెచ్.వి.రమణ, ఏ.ఆర్.హెచ్.సి., హెచ్. సత్యనారాయణ, ఏ.ఆర్.పి.సి.

ఈ కార్యక్రమములో అజిత వేజెండ్ల ఐ.పి.ఎస్., అదనపు ఎస్.పి, పరిపాలన - బి.అచ్యుతరావు, అడిషినల్ ఎస్.పి., క్రైమ్స్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు

## కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయి

- జగన్ సీఎం కావాలని మొక్కుకున్నా
- మొక్కు చెల్లించుకునేందుకు వచ్చా
- మంత్రి కొడాలి నాని



తిరుమల : వైసీపీ అధినేత జగన్ ముఖ్యమంత్రి కావాలనీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రావాలని తాను ఏడుకొండల స్వామికి మొక్కుకున్నానని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని తెలిపారు. ఇప్పుడు మొక్కు తీర్చుకునేందుకు తిరుమలకు వచ్చినట్లు చెప్పారు. జగన్‌కు, ఏపీ ప్రజలకు వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు అన్నారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కృష్ణ, గోదావరితో పాటు ఇతర నదులు పూర్తిస్థాయిలో జలకళను సంతరించుకుంటున్నాయని మంత్రి తెలిపారు. జగన్‌ను ఇబ్బంది పెట్ట డానికి, ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి అనేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే నెల 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తామని పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభిస్తా మనీ, వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుందని పేర్కొన్నారు. కొన్ని మీడియా సంస్థలు, స్వయం ప్రకటిత మేధావులు, ఇతర ముసుగుల్లో కొందరు జగన్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

## క్యాట్ ఫైనాన్షియల్ ప్రారంభం

విశాఖపట్నం, : క్యాటర్ పిల్లర్ ఇన్ కార్పోరేషన్ యొక్క పూర్తి అనుబంధ సంస్థ అయినటువంటి - క్యాటరీపిల్లర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ - క్యాట్ ఫైనాన్షియల్ ఇండియా పేరుతో జూలై 1 నుండి బెంగుళూర్ ప్రధాన కేంద్రంగా భారతదేశంలో తన కార్యకలాపాలను ప్రారంభిస్తున్నట్లుగా ప్రకటించింది.

దీనితోపాటు క్యాటర్ పిల్లర్ కు చెందినటువంటి రెండు భారతీయ డీలర్స్ గామ్రా లిమిటెడ్ మరియు గెయిన్ వెల్ కామో సేలేస్ ప్రైవేట్ లిమిటెడ్లు భారతదేశంలోని కస్టమర్లకు క్యాట్ కు చెందిన అనుకూలీకరించబడిన అన్ని రకాల ఫైనాన్స్ సేవలను ఒకే చోటు నుండి అందించనున్నాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## క్రీడలతో ఆత్మవిశ్వాసం వృద్ధి

శ్రీకాకుళం : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభని వెలికి తీసేం దుకు పోటీలు ఎంతగానో దోహపడతాయని సెట్‌శ్రీ సీఈవో వి.వి.ఆర్. మూర్తి అన్నారు. ఈ మేరకు నగరంలోని ప్రభుత్వ పురుషల కళాశాల మైదానంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు.

ASTROLOGY
శ్రీ శ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

# బక్రీద్‌కు జంతుబలు నిషేధం

విజయనగరం :ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్‌నాడు ఎటువంటి జంతుబలులు ముఖ్యంగా ఆవులను బహిరంగ ప్రదేశాల్లో గాని, రోడ్డుమీదగాని బలి చేయడం నేరమని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.ఎం.వి.ఎ.నర సింహులు తెలిపారు. హింసాత్మక చర్యను, ఆండ్రాయిడ్ ఫోన్లో ఫొటోలు తీయుట, వీడియోలు చిత్రీకరించి వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం నేరంగా పరిగణిస్తామని తెలిపారు.

# పాస్టర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

## ఫ్లోయింగు స్ప్రింగ్స్ చర్చిలో కోర్ కమిటీ ఫాస్టర్లచే ఘన సన్మానం



నర్సీపట్నం : ఫాస్టర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. గురువారం స్థానిక ఫ్లోయింగ్ స్ప్రింగ్స్ చర్చిలో ఎమ్మెల్యేకు కోర్ కమిటీ ఫాస్టర్లు ఘన సన్మానం చేశారు. ఫాస్టర్ బెంజిమన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రంలో యుపి జెస్సీ రత్నకుమార్(హర్వెస్టు మిషన్ డైరెక్టర్) ప్రత్యేక ప్రసంగం చేశారు. నాలుగు మండలాల నుంచి ఫాస్టర్లు తమ వినతులను వినిపించి సమర్పించారు. సన్మాన పత్రాన్ని రెవ.డా.కృపాశిల్పాను(బ్రాంక్ కొండలరావు) చదివి వినిపించారు. గత పాలకులు తమ గోడును పెడ చెవిన పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, బోడపాటి సుబ్బలక్ష్మి, చీటిల రాము, నాయకులు లచ్చబాబు, విజయ్ కుమార్, ఫాస్టర్లు డానియేలు, కిశోర్, స్టీఫెనుతో పాటు 10 మండలాల ముఖ్య నాయకులు వచ్చారు.

# సూర్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేయాలి



## సీపీయం పార్టీ కార్యదర్శి యు.సత్యవతి

సబ్బవరం : విశాఖ ఏజెన్సీలో జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎమ్.సూర్య నారాయణ అలుపెరుగని పోరాటం చేసారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సిపియం మండల పార్టీ కార్యదర్శి యు.సత్యవతి అన్నారు. మండల కేంద్రంలోని ముతా కళాసులు కార్యాలయంలో గురువారం ఎమ్.సూర్యనారాయణ వర్థంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపియం కార్యదర్శి యు.సత్యవతి పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యనారాయణ అటవీ హక్కులపై అలుపెరుగని పోరాటం చేసి రోడ్డు యాక్సిడెంట్ చనిపోయారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేసి ఆయన అడుగు జాడల్లో మనమంతా నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్.గౌరీష్, వై సోంబాబు, కె.కోటి, డి.దేవి, ముతా కళాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్ల శిక్షణ ముగింపు



గ్రామ వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి.కుమార్

అనంతగిరి : అనంతగిరి మండలంలో వాలంటిర్ల శిక్షణా కార్య క్రమం గురువారం ముగిసిందని ఎంపిడిఓ కుమార్ విలేకరులకు తెలిపారు అయితే మొదటి బ్యాచి 154 మంది రెండవ భ్యాచి 89 మందికి మొత్తం 243 వాలింటిర్ లకు విధులు, భాద్యతలు, మీద పూర్తి స్థాయిలో శిక్షణా ఇచ్చామని అన్నారు అలాగే అమలయ్యే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తో పాటు నవరత్నాలు పౌరసరఫరా ఉపాధి హామీ, సంక్షేమ పథకాలు పైన రెండు రోజులు శిక్షణకాలంలో పూర్తి అవగాహన కల్పించడం జరి గిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పెర్సన్ ఎన్ మల్లేష్ భాస్కర్ లు మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు గుమ్మకోట పంచాయతీ కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

## జిల్లాలో 8,321 రేషన్‌కార్డుల తొలగింపు

### జిల్లా సరఫరాల అధికారి నాగేశ్వరరావు



నరసన్నపేట : ప్రభుత్వోద్యోగులుగా ఉండి లబ్ధిపొందుతున్న వారి రేషన్‌కార్డులు తొలగించినట్టు జిల్లా పౌరసరఫరాల అధికారి జి.నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యా లయంలో రేషన్ డీలర్లు, వీఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వోద్యోగం చేస్తూ రేషన్ కార్డులు పొందిన 8,321 మంది కార్డులను రద్దు చేసినట్టు ఆయన వివరించారు. అంతర్జాలం ద్వారా ఉద్యోగుల వివరాలతో అనుసంధానం వల్ల ఈ కార్డులు తొలగింపు జరిగిందన్నారు. వచ్చేనెల 1 నుంచి మేలురకం బియ్యం సరఫరా చేసేందుకు సమాయత్తం చేస్తున్నామని తెలిపారు. గ్రామ వాలంటీర్లకు రేషన్ సరకుల పంపిణీ బాధ్యతలు అప్పగించేందుకు మ్యాపింగ్ ప్రక్రియ చురుకుగా చేపడుతున్నామని చెప్పారు.

# 'ప్రైవేట్'కు పట్టని 'నో బ్యాగ్ డే'

ఎస్సీఈఆర్టీ ఆదేశాలు బేఖాతరు... - యథాతథంగా తరగతులు...
- సృజనాత్మక కృత్యాలు శూన్యం... - ప్రభుత్వ సిలబస్‌ను కూడా పట్టించుకోని వైనం... - దృష్టిసారించని పాఠశాల విద్యాశాఖ.....

అరుకువేలి : రాష్ట్రంలో ప్రభుత్వం నిర్ణయించే కార్యక్రమాల అమలులో అరకులోయలో గల ప్రైవేటు పాఠశాలలు బేఖాతరుగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒత్తిడిలేని చదువులు కొనసాగించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో తప్పనిసరిగా నెలలో రెండు శనివారాలు ఆనంద వేదిక పేరుతో 'నో స్కూల్ బ్యాగ్ డే'ను చేపట్టాలని నిర్దేశించింది. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఇందుకు సంబంధించిన విధివిధానాలు రూపొందించి ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో అకడమిక్ వ్యవహారాలకు సంబంధించి ఏ యాజమాన్య పాఠశాల అయినా ప్రభుత్వం నిర్ణయించిన కార్యక్రమాలను తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. ఎస్సీఈఆర్టీ రూపొందించే పాఠ్య ప్రణాళికలు, ఇతర అంశాలను ప్రైవేటు పాఠశాలలు సైతం అమలుచేయాల్సిందే. కానీ, ప్రభుత్వం ప్రకటించిన 'నో స్కూల్ బ్యాగ్ డే'ను ప్రైవేటు పాఠశాలలు అమలుచేయడంలేదు. దీనిపై పాఠశాల విద్యా శాఖ కూడా పెద్దగా ద ృష్టి సారించడంలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమ్మ ఒడి వంటి పథకాలను తమకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేసిన ప్రైవేటు పాఠశాలలు ఆనంద వేదికను అమలుచేయకపోవడం ఏమిటని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.ప్రభుత్వ సిలబస్ కూడా బేఖాతర్.ఇదిలాఉంటే.. ప్రభుత్వం రూపొందించిన సిలబస్‌లోని పుస్తకాలను కాకుండా ప్రైవేటు పబ్లిషర్ల పుస్తకాలను ప్రైవేట్ స్కూళ్లు పిల్లలతో చదివిస్తున్నాయి. ఆటపాటలు, ఇతర క ృత్యాలు ఇక్కడ కొన్ని ఈ అరకులోయ స్కూల్లలో లేనేలేవు. ఎస్సీఈఆర్టీ కూడా ప్రస్తుతానికి ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు ఉన్న ప్రాథమిక పాఠశాలలకే ఈ కార్యక్రమాన్ని పరిమితం చేసింది. హైస్కూలు విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన బోధనకు ఆటంకం ఏర్పడుతుందేమోనన్న భావనతో వారికి ప్రస్తుతానికి ఈ ఆనందవేదిక కార్యక్రమాలను అమలుచేయడంలేదు. సమగ్ర నిరంతర మూల్యాంకనం కింద నిర్వహించే క ృత్యాలనే కొనసాగిస్తోంది. ప్రాథమిక పాఠశాలలకే ఆనంద వేదిక కింద 'సృజన', 'శనివారం సందడి' కార్యక్రమాలను పరిమితం చేసినా ప్రైవేటు పాఠశాలలు వాటిని కూడా పాటించకపోవడం గమనార్హం. కాగా, రాష్ట్రంలోని దాదాపు 61 వేల పాఠశాలల్లో 70 లక్షల మంది వరకు విద్యార్థులు చదువుతుండగా అందులో 42 శాతం మంది ప్రైవేటు పాఠశాలల్లోనే ఉన్నారు.

ఒకటి, రెండు వారికి ఆనంద వేదిక ఇలా.. : ఒకటి, రెండు తరగతులకు సంబంధించిన విద్యార్థులతో ఒకటి, మూడు శనివారాల్లో పాఠ్యపుస్తకాలు లేకుండా అభినందన గేయాలు, దేశభక్తి గీతాలు, జానపద గేయాలు, పద్యాలు, శ్లోకాలు పాడించడం, కథలు చదవడం, చెప్పడం, అనుభవాలు పంచుకోవడం, బొమ్మలు గీయడం, రంగులు వేయడం, బంకమట్టితో బొమ్మలు చేయడం వంటి కార్యక్రమాలు అమలుచేయాలి.

3,4,5 తరగతుల్లో ఇలా బొమ్మలు గీయడం, రంగులు వేయడం, బొమ్మలు చేయడం, అలంకరణ వస్తువుల తయారీ, ఏకపాత్రాభినయం, నాట్యం చేయడం వంటివి చేపట్టాలి. పాఠశాలల్లో తోటల పెంపకం, పాదులు చేయడం, కలుపు తీయడం, పందిరి వేయడం, ఎరువుల వాడ కంపై అవగాహన కల్పించాలి. పాఠశాలను, తరగతి గదులను, పరిసరా లను పరిశుభ్రంగా ఉంచేలా నేర్పాలి. పుస్తకాల పఠనం, కథలు రాయడం, చెప్పడం వంటివి చేపట్టిం చాలి. అలాగే గ్రామంలోని ముఖ్యమైన అధికారులు, ఇతర ముఖ్యులను పిలిచి వారితో మాట్లాడిం చాలి. కానీ,ఇవి ఏవీ అరకులోయలో గల కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేయడంలేదు. ఇవే కాకుండా ఎస్సీఈఆర్టీ ఇచ్చే ఇతర ఆదేశాలను కూడా అవి పట్టించుకోవడంలేదని పలువురు ఆయా మండల వాసులు అంటున్నారు.

## వెంపాడ శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా

## చిన్నజీయర్ స్వామి వారి వారిజ అంధుల పాఠశాల బాల బాలికలకు భోజనం ఏర్పాటు



భీమునిపట్నం : భీమిలి మండలం వై.యస్. ఆర్.సి.పి నాయకులు వెంపాడ శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చిన్నజీయర్ స్వామి వారి వారిజ అంధుల పాఠశాల బాల బాలికలకు భోజనం ఏర్పాటు చేశారు. అలాగే కరుణ నిలయం అనాధా శ్రమం పిల్ల లకు స్నాక్స్, మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్ట్ బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు భోజనము ఏర్పాటు చేయడమే కాకుండా, తన సొంత నిధులు తో పేద విద్యార్థులకు, గవర్నమెంట్ హైస్కూల్ లో పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు తమ సొంత నిధులతో సాయి రవీంద్ర స్కూల్ ఆవరణలో ఒక ప్రత్యేక ట్యూటర్ ను నియమించారు. వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున విద్యార్థులు, ప్రతినిధి వి.శ్రీనివాసరెడ్డి, ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



అచ్యుతాపురం : పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయుల బొడ్డు సత్యనారయణ, కె అనురాధ సేవలను గుర్తించి వారిని యునై టెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల శాఖ గురువారం అచ్యుతాపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బరపు నూకారాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయలు సెలవు పెట్టినప్పుడు పాఠశాల మూతపడ కుండా మిగులు ఉపాధ్యాయులను గుర్తించి సర్దుబాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్య క్షురాలు కె శ్రీలక్ష్మి, కొత్తపల్లి విజయ ,జి ఎస్ ప్రకాష్, ఆర్ రవికుమార్, సుభాషిణీదేవి, సూర్యలక్ష్మి తదితర ఉపాధ్యాయ, ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలకే వాలంటరీ ఉద్యోగాలు



మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షులు రుత్తల శేషుకుమార్

## మండల టీడీపీ అధ్యక్షులు రుత్తల శేషుకుమార్

మాకవరపాలెం : వైసిపి ప్రభుత్వం వాలంటరీ ఉద్యోగులను వైసిపి కార్యకర్తలకే ఇచ్చారని మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రుత్తల శేషుకుమార్ తీవ్రంగా ఆరోపించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కులం చూడం, మతం చూడం, కేవలం మెరిట్ చూసే వాలంటరీలను నియమిస్తామని చెప్పిన వారు దిగజారి వైసిపి కార్యకర్తలకే ఇచ్చారన్నారు. చాలా మంది యువత ఇంటర్వ్యూలకు పనులు మానుకొని వచ్చిన యువతను ఎందుకు మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ప్రతీ నెల ప్రతీ యువతీ యువకులకు రూ.2వేలు చంద్రబాబు ఇచ్చేవారని, ఇప్పుడు వైసిపి ప్రభుత్వం వారి పొట్ట కొట్టి కేవలం వైసిపి బూత్ ఏజెంట్‌గా వాలంటీర్లను నియమిండం సిగ్గు చేటన్నారు. నాలుగు లక్షల ఉద్యోగాలు రెండు నెలల్లో తీశామని చెబుతున్నారని, 14 నెలలుగా పని చేస్తున్న వారిని తొలగించడమేనా అని ప్రశ్నించారు. ఏఎన్‌ఎంలు, ఉపాధి సిబ్బంది, ఆశ వర్కర్లు, వెలుగు యానిమేటర్లు, కళ్యాణమిత్రులు, గోపాల మిత్రలు, హర్టికల్చర్ ఎంపిఎఇఒలు, అగ్రికల్చర్ ఎపిఎఇలు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లను తొలగించడమే ఉద్యోగ భద్రత అన్నారు. రాష్ట్రంలో 1లక్షల 30వేల రేషన్ కార్డులు చిన్న ఉద్యోగుల తొలగించారన్నారు. చంద్రబాబు పార్టీలకతీతంగా రేషన్ కార్డులు ఇస్తే ఈ ప్రభుత్వం తొలగించడం అన్యాయమన్నారు. అర్బన్ హౌసింగ్, రూరల్ హౌసింగ్ టీడీపీ ప్రభుత్వం మంజూరు చేస్తే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్లు మూసివేయడం ఎంత వరకు సబబు అని అన్నారు. రాజన్న రాజ్యంలో రేడియిజమ్ ప్రతీ గ్రామంలో పెరుగుతుందన్నారు. రాజన్న రాజ్యమో రాబంధుల రాజ్యమో స్పష్టంగా తెలుస్తుందన్నారు. గతంలో మంజూరైన పాసు పుస్తకాలు అన్‌లైన్ లేకపోతే కొత్తగా పాస్ పుస్తకాలు పెట్టుకొమనడం అన్యాయమన్నారు. విత్తనాల కోసం రైతులు టీడీపీ ప్రభుత్వంలో ఏనాడు రైతులు ఇబ్బందులు పడలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు విత్తనాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. గతంలో నిరంతరంగా విద్యుత్ ఉండేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతీ గ్రామంలో జ్వరాలు తీవ్రతరమయ్యాయని, పారిశుద్యం లోపించడం దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేను విన్నాను. నేను చూశాను, నేను ఉన్నాను అన్న వస్తాడు, మంచి రోజులు వస్తాయని చెప్పిన జగన్ ప్రస్తుతం మంచి రోజులు ఇవేనా అని ఎద్దేవా చేశారు. పింఛన్లు చంద్రబాబు 2వేలు ఇస్తే రూ.3వేలు ఇస్తానని చెప్పి ప్రస్తుతం వృద్దులు, వితంతువులకు మోసం చేశారన్నారు. డ్వాక్రా రుణ మాఫీ కూడా చేయలేదన్నారు. కాపులకు చంద్రబాబు నాయుడు 5 శాతం రిజర్వేషన్ ఇస్తే దీన్ని ప్రస్తుత ప్రభుత్వం తీసివేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి వబ్బలరెడ్డి వెంకటరమణ, సీనియర్ నాయకులు ఆర్.యర్రాపాత్రుడు, అల్లు రామునాయుడు, శీరంరెడ్డి సూర్య నారాయణ, రుత్తల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 12 వార్డుల మున్సిపల్ వర్కర్స్ మహాసభ



విశాఖపట్నం : జివియంసి 2వజోన్ 7 నుండి 18 వార్డులు వరకు 12 వార్డుల మున్సిపల్ వర్కర్స్ మహాసభ గురువారం మద్దిలపాలెం సిఐటియు కార్యాలయం నందు జరిగాయి. అందులో 12వార్డుల కమిటీ మెంబర్లు నూతన జోన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా వై.కృష్ణ, అధ్యక్షుడుగా ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శిగా జె.నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమారి, కమిటీ మెంబర్లు పి.అప్పలరాజు, ఇ.అప్పారావు, వి.శ్రీను, ఎస్.రమణ, చెల్లయ్యమ్మ, చంద్రరావు, బేబి త్రినాధం, నల్లయ్య, విజయ, కనకరాజు మొత్తం 17మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మున్సిపల్ రాష్ట్ర అధ్యక్షులు జి.సుబ్బారావు మాట్లాదుతూ మున్సిపల్ కార్మికులు 2007 సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకు ఎన్నో అలుపెరగని పోరాటాలు, సమ్మెలు చేసి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి వారి యొక్క జీత భత్యాలు, పిఎఫ్, ఇఎస్ఐ లాంటి సదుపాయాలు సాధించుకున్నారని కొనియాడారు. అంతేకాకుండా ఇంకా రాబోయే రోజులలో ఈ కార్మికులంతా ఒకటై రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి పర్మినెంట్లు చేయించుకోవాలని, అందులో సిఐటియు మద్దతు ఉంటుందని తెలియజేశారు. అలాగే మున్సిపల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ పోరాడి విజయాలు సాధించిన కార్మికులకు ధన్యవాదాలు తెలియజేసి ఇంకా మున్సిపల్ కార్మికులకు రావాల్సిన సెలవులు, ఐడీ బ్యాడ్జీలు, క్యాజువల్ లీవులు, చెప్పులు, గ్లౌజులు సాధించుకోవాలన్నారు. విజయవాడలో రాష్ట్ర మున్సిపల్ మంత్రి బొత్స సత్యనారాయణని కలిసి ఆగస్టు 15వతేదీ నుండి పారిశుధ్య కార్మికుల రూ.18000/-లు, 279 జీవో రద్దు, ఇంజనీరింగ్ కార్మికులకు రూ.18,000/-లు జీతాన్ని ఇపి&్పంచాలని మంత్రికి తెలియజేసిన విషయాలను కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం జె.నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో

జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియనన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, మణి, కుమారి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు, డిక్షనరీలు అందజేత



నర్సీపట్నం : నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) నందు వాసవీ క్లబ్ వి208ఎ గవర్నర్ గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ సుతాపల్లి నరసింహమూర్తి పుట్టిన రోజు వేడుకను పురస్కరించుకొని గురువారం పాఠశాలకు 10 కుర్చీలు, ప్యాన్లు, విద్యార్థులకు డిక్షనరీలు, నోటు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని, వచ్చే ఏడాది 10వ తరగతిలో 10/10 సాధించిన అందరికి వెలగా నారాయణరావు, నరసింహ మూర్తిలు చెరో రూ.2000 అందిస్తామని, ట్రిపుల్ ఐటి సాధించిన వారికి ఆరు సంవత్సరాలు పూర్తిగా ఫీజు చెల్లిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.సాల్మన్‌రాజు మాట్లాడుతూ పాఠశాలకు, విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం పై కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిఎస్.కుమార్, జోన్ చైర్మన్ టి.అయ్యప్ప, క్లబ్ సెక్రటరీ గ్రంధి కృష్ణ, ట్రెజరర్ పలుకూరి రాజా, పచ్చిగోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతిమ కోరిక లఘుచిత్రం విడుదల



విశాఖపట్నం : ప్రముఖ నటులు జి.వి.త్రినాధ్ కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో రూపు దిద్దుకున్న 'అంతిమకోరిక' లఘు చిత్రం లక్ష్మీవారం సాయంత్రం, వైశాఖి జలఉద్యానవనంలో విడుదలైంది. జి.వి.త్రినాధ్ స్వాగతం పలుకగా, కోరుకొండ రంగారావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విశాల శివ చైన్ షోలరాజు శ్రీనివాసరావు జ్యోతిప్రజ్వలన అనంతరం జి.వి.త్రినాధ్ కళారంగ ప్రస్థానాన్ని వేముల భాస్కరాచారి ఎ.వి.ని ప్రదర్శించి అందరినీ ఆహ్లాదపరిచారు. చిత్రాన్ని వీక్షించిన మూఢనమ్మకాల వలన మానవతా విలువలు తగ్గుతున్నాయని, మనిషి బ్రతికుండగా ఇచ్చే విలువను, పార్థివదేహానికి ఇవ్వడంలేదని, త్రినాధ్ ఈ చిత్రాన్ని చక్కగా రూపుదిద్దారని అభినందించారు. ఆయన ద్వారా మరిన్ని చిత్రాలు రావాలని, దానికి మనమందరం సహకరించాలని కోరారు. అతిథులందరూ మట్లాడుతూ మంచి చిత్రాన్ని అందించిన త్రినాధను కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు రమేషకుమార్ పట్నాయక్, శ్రావ్య సినీగీతాలు, స్టార్డాన్స్ ఫిల్మ్ అకాడమీ సంతోష్ వెస్టన్ డాన్స్, బేబి ధార్మిక రింగ్ డాన్స్ అలరించాయి.

చిత్ర నిర్మాత జి.సరోజ, వైశాఖి జలఉద్యానవనం డైరక్టర్ సిహెచ్. చిట్టిబాబు, స్టార్ మేకర్ ఎల్. సత్యానంద్, ప్రముఖ సినీనటులు, దర్శకులు ప్రసన్నకుమార్, ప్రముఖ సినీనటులు, దర్శకులు యాదకుమార్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ డి.జి.ఎం. డా వి.చిట్టిబాబు, టాక్స్ కన్సల్టెంట్, ఎన్రిచ్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు ఎం.తిలక్ పట్నాయక్, బి.జె.పి. సిటీ జనరల్ సెక్రటరీ ఎం.రవీంద్రరెడ్డి, బ్యూటీషియన్ అసోసియేషన్ కన్వీనర్ వెలగల పద్మజారెడ్డి, పాల్గొన్నారు.

# అన్‌రాక్ భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

## బీజేపీ యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు



లక్ష్మినారాయణకు వినతిపత్రం అందజేస్తున్న గంగబాబు

మాకవరపాలెం : అన్‌రాక్ భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారంతో పాటు యువతకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణకు బిజెపి యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగబాబు మాట్లాడుతూ మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామంలో సుమారు 4వేల ఎకరాల్లో అన్‌రాక్ కర్మాగారం నిర్మించడం జరిగిందన్నారు. అప్పటి యుపిఎ ప్రభుత్వంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో భూసేకరణ జరిగిందన్నారు. రైతులు పూర్తిగా వ్యతిరేకించినా ఎపిఐసి మొండి వైఖరితో భూములు తీసుకున్నారన్నారు.

తర్వాత రైతులకు నష్టపరిహారంతో పాటు ఆర్ కార్డులు ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం జరిగి దన్నారు. ఇప్పటికీ 10 సంవత్సరాలు గడిచినా రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందలేదన్నారు. గతంలో అఖిలపక్షం తరపున పాదయాత్రకు పార్టీ తరపున పాల్గొని అన్‌రాక్ కర్మాగారం నుంచి జిల్లా కలెక్టర్‌కు సమస్యలు విన్నవించడం జరిగిందని చెప్పారు. చాలా సార్లు స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని అధికారులకు వినతిపత్రం అందజేసినా ఎటువంటి చర్యలు తీసుకోలే దన్నారు. అలాగే అన్‌రాక్ కర్మాగారం తీసుకున్న భూమి చాలా నిరుప యోగంగా ఉందన్నారు.

సంవత్సరానికి రెండు పంటలు పండే భూమి బోడు భూమిగా మారిపోయి ఉందన్నారు. కంపెనీకి అవసరమైన భూమిని తీసుకొని మిగతా భూమిని మరలా రైతులకు ఇచ్చే విధంగా పార్టీ తరపున కృషి చేయాలని కోరారు. అలాగే భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరహారంతో పాటు యువతకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.

# స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళయినా ఫలాలు గిరిజనులకు అందడంలేదు

## గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిలో సురేంద్ర




అనంతగిరి : గిరిజన సంగం ఆధ్వర్యంలో గురువారం అరకువేలి దండ కారణ్య కళాశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కీల్లోసురేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గిరిజనసంగం ,1, రాజ్యాంగ హక్కులరక్షణ 2.భూమిపై హక్కు 3 అడవిపై హక్కులు రక్షణ కు గిరిజనులు ఈ ఆదివాసీ దినోత్సవం పిలిపిస్తుంది.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన అటవి విదానం తెచ్చి గిరిజనుల కు అడవినుంచి దూరం చెయ్యాలని చూస్తుందని ఆటవిహక్కుల చట్టాన్ని రద్దుచేయాలని కుట్రచేస్తుంది. గిరిజన ప్రాంతంలో రాజ్యాంగ రక్షణ హక్కులైన 5,6 షెడ్యూల్ హక్కులు తొలగించాలని ప్రయత్నం చేస్తోంది. ఆదివాసీలు నివాసం ఉన్న అడవులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని పార్లమెంట్లో చట్టం చెయ్యబోతుంది.దీనికి వ్యతిరేకంగా గిరిజన ప్రజలు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. గిరిజన హక్కులు, చట్టాలు ఆచారాలు పరిరక్షిం చేందుకు గిరి జనులు పోరాటం చేయాలని, గిరిజన ప్రాంతంలో జీవో న.3.ప్రత్యేక డీఎస్సీ ఆరోగ్యం, విద్య ఉపాధి కోసం యువత ముందుకు వెళ్లాలని డిమాండ్ చేయడ మైనది. అనంతరం ఏస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం రోజున నిర్వహించిన వ్యాసరసన,క్విజ్ ఫోటీల విజేతలకు బహుమతులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో కళ శాల ప్రిన్సిపాల్ శ్రీను బాబు గిరిజనసంగం నాయకులు కె.రామారావు, కె,చినబాబు, పి.బాలదేవ్ ఎస్ఎఫ్ఐ నాయకులు పి.రామన్న, ఎస్. బాబురావు పి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోండి : తహశీల్ధార్ కె.పద్మావతి

పెద్దాపురం : పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పద్మావతి తెలిపారు. గురు వారం ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పద్మావతి మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30 తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2020 కు ఎలక్షన్ కమిషన్ అనుమతినిచ్చిందని తెలిపారు.2020 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ముందుగానే ఈ స్పెషల్ సమ్మర్ రివిజన్ లో ఆధారాలు చూపించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.బూత్ లెవెల్ ఆఫీసర్లు వారి బూత్ స్థాయిలో ఇంటింటికి తిరిగి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ అధికారులకు సహకారం అందించి అర్హులైన ఓటర్లు నమోదు ప్రక్రియలో భాగస్వామ్యులు అవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏవో చిన్నారావు, పెద్దాపురం, సామర్లకోట డిప్యూటీ తహశీల్దార్లు కృష్ణారావు, శ్రీనివాస్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున గోపు మురళీ,సంగినీడి భవన్నారాయన,సేపేని సురేష్,టిడిపి తరుపున తోటకూర శ్రీనివాస్, బిజెపి తరుపున వి.వి.రమణ, సీపీఎం తరుపున నీలపాల సూరిబాబు, కంచుమర్తి కాటంరాజు,సీపీఐ తరుపున పెద్దిరెడ్డి సత్యనారాయణ, బోడుకొండ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరం మార్కెట్‌లో శ్రావణ సందడి-ధరలు పైపైకి



సబ్బవరం : సబ్బవరం మార్కెట్‌లో శ్రావణ సందడి కనిపించింది. మండల కేంద్రంలో గురువారం శ్రావణ సందడి కనిపించిందని చెప్పవచ్చును. ధరలు పైపైకి వెళ్లడం చూసి ఇక్కడ మహిళలు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ ధరలు చూసి ఆకాశంలో చుక్కలు కనిపిస్తున్నాయని మహిళలు అంటున్నారు. వస్త్రముల ధరలు, బంగారు నాణెం ధరలు ఎక్కువగా ఉన్నాయని కొందరు మహిళలు, పూజకు పువ్వులు ధరలు అధికంగా ఉన్నాయని మరి కొంత మంది గృహిణులు అంటున్నారు. ఒక గ్రాము బంగారం ధర నాలుగు వేలు వరకు ఉందని, అలాగే పువ్వుల ధరలు చామంతి 10 రూపాయలు, గులాబీ 15 రూపాయలు కొబ్బరికాయ 20 రూపాయలు అరటిపండ్లు పెడ 80 రూపాయలు యాపిల్ బత్తాయి 20 రూపాయలు పళ్లరకాలు అన్నీ అధిక ధరలకు ఇక్కడి వ్యాపారులు అమ్ముతున్నారు. అయినా తప్పదని మహిళలు కొంటున్నారు. పూజకు పనికి వచ్చే సామాగ్రి అన్నీ కొనకపోతే వరలక్ష్మిదేవి ఆగ్రహిస్తుందని మహిళలు అంటున్నారు. భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి దేవిని పూజిస్తే లక్ష్మిదేవి కరుణిస్తుందని కొందరి విశ్వాసం, నియనిష్టలతో వరలక్ష్మిదేవిని పూజిస్తే నిత్యం సౌభాగ్యంగా ఉంటారని ఇక్కడి మహిళలు అంటున్నారు.

# 500 మందికి ఉచితంగా కంటి పరీక్షలు



సబ్బవరం : మండలంలోని గుల్లేపల్లి గ్రామంలోని అక్షర ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం ఇంజనియర్స్ ఇండియా లిమిటెడ్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద ఎన్‌జిఓ మరియు శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఇంజనియర్స్ ఇండియా మేనేజర్ రొంగలి శంకర్రావు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ మానవునికి నేత్రాలు ఎంతో ముఖ్యమైనవి వాటిని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా కంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ఈ సంస్థ ద్వారా పలు గ్రామాల్లో 200 ఉచిత వైద్య శిబిరాలు ఆపరేషన్స్ నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చామని తెలిపారు. అనంతరం ఈ శిబిరంలో 500 మంది కంటి పరీక్షలు నిర్వహించి వారికి కంటి అద్దాలు మందులు ఉచితంగా పంపిణీ చేసారు. వీరిలో 70 మందికి మెరుగైన వైద్యం కాట్‌రాక్ట్ శస్త్ర చికిత్సలు కోసం శంకర్ ఫౌండేషన్ హాస్పటల్‌కు తరలించామని అన్నారు. వారికి ఉచిత వసతి రవాణా సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో అక్షర పాఠశాల ప్రిన్సిపాల్ బి.అప్పారావు, శంకర్ ఫౌండేషన్ సిబ్బంది, లత, జగదీష్, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భవనాల క్రమబద్ధీకరణ గడువు ఈనెలాఖరు వరకు

పెద్దాపురం : పెద్దాపురం పట్టణంలోని అక్రమ కట్టడాలు ప్లాన్లకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు ఈ నెలాఖరు వరకు గడువు ఉన్నదని పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శేఖర్ తెలిపారు. ప్రభుత్వం గడువు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చినదని, అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలని, లేనియెడల ఆస్తి పన్ను వందశాతం అధికంగా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడునని, కావున గడువు సమయంలో, నిర్ణీత పత్రాలు దాఖలు చేసి, అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరిం చుకోవాలని కమిషనర్ శేఖర్ తెలిపారు.

## నులిపురుగులు దినోత్సవం సందర్భంగా

# పాఠశాల విద్యార్థులకు మాత్రలు పంపిణీ



అనంతగిరి : అనంతగిరి మండంలో గల గుమ్మ కోట పంచాయతీ ఏపీ జి ఆర్ స్కూల్ మరియు భీంపోలు పంచాయతీ, భీంపోలు జీఏహెచ్ పాఠశాలలో నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని 270 మంది విద్యార్థులకు గాను 266 మంది విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు మింగించడం జరిగింది కార్యక్రమంలో డాక్టర్ పి సతీష్ మాట్లాడుతూ నులి పురుగులు రాకుండా (త్రాగు నీరు) మంచినీరు త్రాగాలి నీరు కాచి వడకట్టి త్రాగాలని పరిశుభ్రమైన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి భోజనం చేసే ముందు చేతులు సబ్బుతో బాగా కడుగుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో గుమ్మ కోట ఏపీ జీఆర్ ప్రిన్సిపాల్ వర్రప్రసాద్ భీం పోలు జి ఏహెచ్ హెడ్మాస్టర్ అప్పలనాయుడు, ఎమ్ డి హెచ్ ఈ, పట్నాయక్, బొంగ సింహాచలం, తదిరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ జిల్లా కేంద్రంగా అరకు వేలిలోనే ఏర్పాటు చేయాలి



అరకులోయ : కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ, జిల్లా కేంద్రంగా అరకు వేలిలోనే ఏర్పాటు చేయాలి, అధికారం అడ్డంపెట్టుకుని సాలూరు ప్రాంతంలో కేంద్రీయ గిరిజన యూనివర్సిటీని తరలిస్తామన్నా ఆలోచనలు నాయకులు తక్షణమే మానుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని నూతన జిల్లాగా ప్రకటిస్తాం అన్న మాటలకు అనుకూలంగా, అరకు వేలి ప్రాంతంలో నూతన జిల్లా కేంద్రంగా "కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ" ఏర్పాటుకు ఉద్దేశించి, అరకు వేలి మండలంలో పాత బలుగుడా సమీపంలో గల 95 ఎకరాల భూమిని కొద్ది నెలల క్రితం పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్ స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి స్థల నిర్ధారణ చేశారు. దానిని స్థానిక ప్రజలు, ఆదివాసీ గిరిజన విద్యార్థులు, హర్షించి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు గాని అరకువేలి నూతన జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయనున్న కేంద్ర గిరిజన యూనివర్సిటీని, సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజన్నదొర మన గిరిజన శాఖ మంత్రిపుష్పశ్రీ వాణి సహాయంతో, అధికారాన్ని అడ్డంపెట్టుకుని కేంద్రీయ గిరిజన యూనివర్సిటీని, సాలూరు ప్రాంతంలో ఏర్పాటుకు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నా విషయాన్ని తెలుసుకున్న అరకువేలి ప్రాంత ప్రజలు, విద్యార్థులు స్థానికులు ఎంతో ఆవేదన చెందుతున్నారు,

ఇందులో భాగంగా ఐక్య ఆదివాసి సమితి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో అరకువేలి డిగ్రీ కాలేజీ విద్యార్థులతో సమావేశమై కేంద్ర గిరిజన యూనివర్సిటీ యొక్క ప్రాముఖ్యతను గురించి అవగాహన పరుస్తూ అరకువేలి ప్రాంతంలో కాకుండా ఇతర ప్రాంతాలలో కేంద్రీయ గిరిజన యూనివర్సిటీని తరలిస్తే ఊరుకునేది లేదని అవసరమైతే ఐక్య పోరాటాలతో హెచ్చరించారని, ఉన్నత విద్య మన హక్కు అని, మన ప్రాంతానికి వచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి నమ్మించి ఆశ చూపించి చివరకు వారి యొక్క అధికారాలను అడ్డంపెట్టుకుని మా ప్రాంతానికి అన్యాయం మోసం చేసి ఇతరులు తమ ప్రాంతానికి కేంద్రీయ గిరిజన యూనివర్సిటీని తరలిస్తే ఎన్ని ఉద్యమాలు కైనా ఎన్ని పోరాటాలు చేయడానికైనా విద్యార్థులు సిద్ధంగా ముందుకు రావాలని సూచించారు.ఈ విషయాన్ని అరకువేలి ప్రాంత ప్రజలు స్థానిక ఉద్యమ సంఘాలు, నాయకులు యువతీ యువకులు, విద్యార్థులు గుర్తించి ఐక్య పోరాటానికి కలిసికట్టుగా ముందుకు వచ్చి సహకరించాలని విన్నవించారు. ఇలా మూసుకుని ఉన్న అందుకే ప్రభుత్వం నుండి రావలసిన ఎన్నో అవకాశాలు మనకు రాకుండా ఉన్నాయని మా హక్కులు చట్టాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి అని, అందుకే మా ప్రాంతం వెనుకబాటుతనానికి గురై పోతుందని తెలియపరిచారు.

కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ అరకువేలిలో ఏర్పాటు చేయడం ఉత్తమమని దీనికి భౌగోళికంగా పాపులేషన్ పరంగా ఇక్కడే ఏర్పాటు చేయడం అందరికీ మంచిదని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరియు అధికారులు సైతం గుర్తించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఆదివాసి సమితి అధ్యక్షుడు మొస్య ప్రేమ్ కుమార్ మరియు ఐక్య ఆదివాసి సమితి కార్యదర్శి సుంకరి బాలమురళి, శాస్త్రి, ఆనంద్, మరియు అరకువేలి డిగ్రీ కాలేజీ విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు,

## ఎన్.ఆర్.ఐ మెడికల్ విద్యార్థులు నిరసన

భీమునిపట్నం: ఎన్.ఎం.సి బిల్లుకు వ్యతిరేకంగా సంగివలస లో ఉన్న ఎ.పి జూనియర్ డాక్టర్లు, ఎన్ఆర్.ఐ మెడికల్ కళాశాల విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఎన్.ఆర్. ఐ ఆసుపత్రి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పద్మావతి నాయుడు మాట్లాడుతూ ఇటీవలే పార్లమెంట్ ఆమోదం పొందిన ఎన్.ఎం.సి బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేసారు. రోగికి ఏవ్యాధి ఉన్నదో ఆరేళ్ళు చదువుకున్న డాక్టర్లు నిర్ధారణ చేయగలరనీ అన్నారు. నాణ్యమైన మందులు పాలకులకా, నాసిరకం మందులు ప్రజలకా అన్న ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ మెడికల్ కళాశాల వైద్యులు, పి.జి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డుల జారీకి చర్యలు త్వరలో భీమిలి ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్

భీమునిపట్నం: భీమిలి తో పాటు ఇతర ప్రాంతాల్లో త్వరలో ఆధార్కార్డుల జారీ చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్-2 వెంకటేశ్వరరావు తెలిపారు. భీమిలి లో గతంలో ఆధార్ కార్డులు జారీ సవరణలు మీ సేవా కేంద్రంలో జరిగేవని కొన్ని కారణాల వల్ల నిలిపివేశారని చెప్పారు. దీంతో ఈ ప్రాంతానికి చెందిన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఆధార్ కోసం విశాఖ వరకు వెళ్లాల్సిన పరిస్థితిఏర్పడుతోందని ఈ విషయాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు మంత్రి ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ప్రాంతంలో ఆధార్ కార్డుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. దానికి సంబంధించి ఏ తేదీల్లో ఎక్కడ దీన్ని ఏర్పాటు చేస్తారో అధికారులు ప్రకటిస్తారని పేర్కొన్నారు.

## మజ్జివలస పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమావేశం

భీమునిపట్నం: భీమిలి మండలం మజ్జివలస పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ వారి ఆద్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు.దీనిలో భీమిలి సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వై ఎస్ ఆర్ ఉచిత పంటల భీమా పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా రైతులు వరి పంటకు చేయించాలని సూచించారు,కేవలం ఒక రూపాయి చెల్లించి మీసేవ ద్వారా ఆదార్ కార్డ్,పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాస్ బుక్,ఫోటో తీసుకొని వెళ్లి చేయించుకోవాలని కోరారు.భీమిలి వ్యవసాయ అధికారిణి సంధ్యారత్నప్రభ మాట్లాడుతూ వరి నారు వేయనివారు నేరుగా వెదజల్లడం ద్వారా కాలం మరియు పెట్టుబడి కలిసి వస్తాదని అన్నారు.

## 11నుండి పంపా రిజర్వాయర్ నీరు విడుదల

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక పంపా రిజర్వాయర్ నుండి సుమారు 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించే పంపా రిజర్వాయర్ నుండి పంట పొలాలకు నీటిని ఈనెల 11 వ తారీకునుండి పంపా ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేయుటకు డీఈ శేషగిరిరావు గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రకటించినారు.ఇటీవల వర్షాలకు పంపానది నీటిమట్టం 96 అడుగులకు చేరుకుందని,ఈ నెల11వ తారీఖున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ విప్,తుని ఎమ్మెల్యే దాడిశెట్టి.రాజా నీటిని విడుదల చేస్తారని తెలిపారు.

## సేవా దృక్పదంతో పని చేయండి..సంతృప్తి పొందండి

### మాజీ ఎమ్మెల్యే డివి.సూర్యనారాయణరాజు



కోటవురట్ల: సేవా దృక్పదంతో పని చేసి సంతృప్తి పొందాలని మాజీ ఎమ్మెల్సీ, వైసిపి నాయకులు డివి.సూర్యనారాయణరాజు అన్నారు. గురువారం ఆయన మండల సమావేశ మందిరంలో జరుగుతున్న వాలంటీర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గని వాలంటీర్లను ఉద్దేశించి కాసేపు మాట్లాడారు. వీరంతా ముఖ్యమంత్రి జగన్మోహనర్రెడ్డి ప్రతినిధులన్నారు. బాధ్యతగా, సేవా దృక్పదంతో పని చేసి అందరి వద్ద మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. తమకు కేటాయించిన ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేది తెలుసుకొని వారికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సర్వే



గొలుగొండ: నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్థామని గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన సాలికమల్లవరం, పప్పుశెట్టిపాలెం గ్రామాల్లో ఇళ్ల స్థలాలు సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిగా పూర్తి చేయాలని సర్వే అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థలం లేని నిరుపేదల అందరికీ ఇళ్ల స్థలాలను కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కొండబాబు, సర్వేయర్ చినబాబు, విఆర్ఓ పడాల్, ఆయా గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన ఎమ్మెల్యే జోగేశ్వరరావు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని గురువారం మండపేట ఎమ్మెల్యే వి.జోగేశ్వరరావు దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో దేవస్థానం ఏఈవో ఎం.కె.టి.వి.కె.ప్రసాద్, సూపరింటెండెంట్ గొల్లు.సత్య నారాయణ ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేసిన అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.

## సత్యదేవుడ్ని దర్శించిన బీజేపీ జాతీయ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్ పాటిల్

**- రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం శంకర్ గౌడ్ పాటిల్**

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని గురువారం బీజేపీ జాతీయ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్ పాటిల్ దేశ వ్యాప్తంగా రైతుల సమస్యలపై స్వయం పరిశీలనలో భాగంగా రెండు రోజుల పర్యటన నిమిత్తము వచ్చిన ఆయన శ్రీ స్వామి వార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదమును అంద జేశారు. అనంతరం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పీడిత ప్రాంతాలలో,అధిక వర్ష ప్రభావితం ప్రాంతాలలో పర్యటిస్తున్నామని,కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ప్రతీ రైతుకు అతని ఖాతాలో వేస్తున్న రూ.6,500/' లతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతుకు ఇస్తామన్న రూ6,000/- కలిపి రూ.12,500/- రైతులకు అందేలా చూడాలని కోరుతున్నామని అన్నారు.అయితే ప్రస్తుతం దేశంలో హర్యానా రాష్ట్రం తరువాత ఆంధ్రప్రదేశ్లో చెరకు రైతులు కష్టాలలో ఉన్నారని,కావున వారికి చెరుకు ఫ్యాక్టరీ ద్వారా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు సకాలంలో చెల్లించే విధంగా చూడాలని కోరారు.దేశ ప్రజలకు పట్టెడు అన్నం పెడుతున్న రైతును కేంధ్ర ప్రభుత్వం వారిని వెన్నుముకగా భావించి వారికి అండదండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కిసాన్ అధ్యక్షుడు వేటుకూరి.సూర్యనారాయణ,పెండెం.సత్యనారాయణ,దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు సింగిలిదేవి.సత్తిరాజు,కామర్స్ చిరంజీవి, పి.వి.యస్.యన్.వర్మ,యార్లగడ్డ.రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యాసరచన పోటీలు



విశాఖపట్నం: క్విట్ ఇండియా డే సందర్భంగా వైసీపీ నాయకుడు కే గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రైల్వే న్యూ కాలనీ లో కె ఎన్ ఎం బాలికల ఉన్నత పాఠశాల జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది పోటీలలో గెలు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ అదేవిధంగా పాల్గొన్న వారికి కన్సొలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రాము ఉపాధ్యాయులు స్వర్ణకుమారి , కే విరోనిక ,నిత్య ,బి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు ప్రథమ బహుమతి భార్గవి ద్వితీయ పి మౌనిక, తృతీయ త్రివేణి లకు అందజేయడం జరిగింది కార్యక్రమంలో పోటీలో పాల్గొన్న మిగతా వారికి ప్రోత్సాహక బహుమతులు గా విద్యా సామాగ్రి అందజేయడం జరిగింది

## మురుగన్కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన మెకానికల్ ఇంజనీర్విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.మురుగన్కు అన్నా యూనివర్సిటీ చెన్నై నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(డాక్టరేట్ ) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు.అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.మురుగన్ తమిళనాడు సాలెమ్లో గల ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.ఆర్. విజయన్ నిర్దేశకత్వంలో సమర్పించిన "పెర్ఫార్మెన్స్ ఎన్ హెన్స్ మెంట్ ఆఫ్ ట్విస్ట్ ఇన్సెర్టెడ్ సోలార్ కలెక్టర్ యూజింగ్ బూస్టర్ రిఫ్లెక్టర్స్" అనే థీసిస్కు అన్నా యూనివర్సిటీ చెన్నై నుండి ఈ డాక్టరేట్ లభించిందని సతీష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సంస్థలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్గా సేవలందిస్తున్న డా.మురుగన్ మరింత మందికి మార్గదర్శకంగా నిలవాలని, విద్యార్థులకు చక్కటి మార్గనిర్దేశికత్వం చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి,క్యాంపస్ డైరెక్టర్ డా. ఎమ్.శ్రీనివాసరెడ్డి,ప్రిన్సిపాల్స్ డా.టి.కె.రామకృష్ణా రావు,డా.ఆదిరెడ్డి రమేష్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎ.రామకృష్ణ,వివిధ విభాగాది పతులు ఉపాధ్యాయ,సిబ్బంది తదితరులు అభినందలు తెలియజేసారు.



**స్థానిక క్రాంతినగర్ శ్రీ శారద విద్యా నిలయం ఆఫ్ రోబోటిక్స్ ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ను ఎయు ఉపకులపతి ఆచార్య పివీజీడీ ప్రసాద్రెడ్డి ప్రారంభిస్తున్న దృశ్యం. చిత్రలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్**

## జీవీఎంసీ ఉన్నత పాఠశాలను అభినందించిన కేంద్ర స్మార్ట్ సిటీస్ ప్రాజెక్ట్ బృదం




భీమునిపట్నం: భీమిలి జోన్ పరిధి 18వ వార్డులో గల జీవీఎంసీ ఉన్నత పాఠశాలను, కేంద్ర స్మార్ట్ సిటీస్ ప్రాజెక్ట్ బృందం ప్రతినిధులు ప్రసన్న దేశాయి తదితరులు ( సి ఐ టి ఐ ఐ ఎస్ ) గురువారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణను, పాఠశాల తరగతి గదులను, స్మార్ట్ తరగతులను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టి సింహాచలం కేంద్ర బృందం తనిఖీలో పాఠశాల పనితీరు మరియు పాఠశాల ఆవరణ బాగుందని, అభినందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అల్లాడ శ్రీనివాసరావు ,సుజాత కుమారి , నయీమ్ ,వెంకట్రావు , ఆల్తి రామకృష్ణ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డి వార్మింగ్ డే సందర్భంగా విద్యార్దులకు మాత్రలు పంపిణి

భీమునిపట్నం: విద్యార్థులకు డి వార్మింగ్ డే సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించి మాత్రలు వేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చెట్టి సింహాచలం, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది హరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. మండలం, మునిసిపాలిటీ లలో ఉన్న అన్ని ప్రభుత్వ పాటసాలకు పంపిణిచేసారు



## జిఓ 482 ను రద్దు చేసి ప్రమోషన్లు 70 శాతం పెంచాలి

**అడిషనల్ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఎపి గ్రామ రెవిన్యూ సహాయకుల ( వి.ఆర్.ఎ ) సంఘం సభ్యులు**



విశాఖపట్నం: జిఓ 482 ను రద్దు చేసి ప్రమోషన్లు 70 శాతం పెంచాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల ( వి.ఆర్.ఎ ) సంఘం సభ్యులు గురువారం ఉదయం అడిషనల్ జాయింట్ కలెక్టర్ ఇంచార్జ్ డివిజనల్ అదికారి అయిన వెంకటేశ్వరావు ను కలసి వినతి పత్రం సమర్పించారు . ఈసందర్బంగా సంఘం అద్యక్షుడు పి.అప్పారావు మాట్లడుతూ జిల్లాలో 1200 లకు పైగా వి.ఆర్.ఎ లుగా పనిచేస్తున్నామని గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వానికి అను సంధాన కర్తగా పని చేస్తూ సేవలనిధిస్తున్నామని ప్రస్తుతం మావేతనం 10 .500 మాత్రమేనని గతంతో తాము చేపట్టిన ధర్నాలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నాయకుడైన వై .ఎస్ జగన్ మోహన్ రెడ్డి తాము చేపట్టిన అందోళనకు మద్దతిస్తూ వై .సి.పి ప్రభుత్వం అదికారం లోకి వస్తే ( వి.అర్.ఎ ) లకు 18000 వేల వేతనం చెల్లిస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు . అలాగే వి.అర్.ఒ , అటెండర్ , డ్రైవర్ , చైన్ మెన్ , వాచ్ మెన్ లుగా పనిచేస్తున్నవారికి పదోన్నతలు కల్పిస్తామన్నారని , నామినీలకు వి.ఆర్.ఒ లుగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు . కానీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 90 శాతం ఎస్ .సి , ఎస్ .టి లుగా ఉన్నటువంటి మా ( వి.ఆర్.ఎ ) లకు ప్రభుత్వం తెల్ల రెషన్ కార్డులు రద్దు చేసిందని , అలాగే పదోన్నతల విషయంలో జిఓ నంబర్ 482 ను రద్దు చేసి ప్రమోషన్ల కోట 30 శాతం నుండి 70 శాతం పెంచేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కరించాలని ఈసందర్బంగా ఆయన కోరారు . ఇటివలే కాలంలో ప్రభుత్వం అంగన్వాడీ లకు , ఆశ కార్యకర్తలకు , హోంగార్డ్ లకు వేతనాల పెంపుతో పాటుగా మరి కొన్ని మంచి నిర్ణయాలు తీసుకున్నారని అందుకు ఎపి గ్రామ రెవిన్యూ సహాయకుల ( వి.ఆర్.ఎ ) సంఘం సభ్యులు అబినందనలు తెలియజేశారు . కార్యక్రమంలో వి.ఆర్.ఎ లు ఖాదర్ , రవి , నానాజీ , చిన్నారావు తదితరులు పాల్గున్నారు.

## బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్



నర్సీపట్నం: బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. గురువారం పెదబొడ్డేపల్లి మెప్మా కార్యాలయంలో వాలంటీర్ల ముగింపు శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఒక్కో వాలంటీర్లకు 50 కుటుంబాలను అప్పగించామని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆ కుటుంబాలకు అవసరమయ్యే పథకాల వివరాలను కూడా వాలంటీర్లు తెలుసుకోవాలని అన్నారు. వాలంటీర్ల పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, లేదంటే చెడ్డ పేరు తీసుకువచ్చే వారు అవుతారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవరత్న పథకాలను ప్రజలకు ఎంత చేరువ చేస్తే అంతలా ప్రజలు లాభపడతారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్న పథకాలు ప్రతీ లబ్దిదారుడికి చేరేలా వాలంటీర్లు అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల పర్యటనకు వచ్చినప్పుడు ఆయా గ్రామ వాలంటీర్లతో సమావేశమై ప్రజల సమస్యలపై చర్చిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. అంతకు ముందు గ్రామ వాలంటీర్లుగా ఎంపికైన వారికి నియామకపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, నాయకులు భేతిరెడ్డి విజయ్కుమార్, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**నామినేటెడ్ పదవులకు, స్థానిక ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్**

**రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం**

**పేదలకు ఐదేళ్లలో పాతిక లక్షల గృహాలు కట్టిస్తాం**

**75 శాతం స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తాం**

**గ్రామ వాలంటీర్లు చిత్తశుద్ధితో పని చేయాలి: మంత్రి అవంతి**



మధురవాడ : ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవానికి అందే విధంగా వార్డు వాలంటీర్లు పనిచేయాలని మంత్రి అవంతి పిలుపునిచ్చారు, మధురవాడ శిల్పారామం జాతరలో గురువారం జరిగిన వార్డు వాలంటీర్ల నియామకం పత్రాల పంపిణీ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ హాజరై 4, 5, 6 వార్డులకు గాను 1240 మందికి నియామక పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ పార్టీలకు అతీతంగా చిత్తశుద్ధితో, సేవా దృక్పథంతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని సూచించారు, రానున్న రోజుల్లో కొత్త కంపెనీల్లో 75% స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించే విధంగా చట్టం చేశామన్నారు, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్ ద్వారా పెద్ద పీట వేస్తున్నామన్నారు, పేదలకు ఐదేళ్లలో పాతిక లక్షల ఇళ్లు నిర్మించనున్నామని అందుకుగాను ప్రభుత్వ భూమిని సేకరిస్తున్నామన్నారు, నిరుద్యోగ యువతకు జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనున్నామని తెలిపారు, కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు, జెసి-2 వెంకటేశ్వరరావు, జోన్-1 కమిషనర్ బి రాము, నాలుగైదు వార్డుల అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, పోతిన శీను, పోతిన ఎల్లాజీ, పోతిన వరం, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మహా విశాఖ 4వ వార్డు పరిధి కొమ్మాదిలో మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, ఐదు కోట్ల రూపాయలతో 27 ఎకరాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మినీ స్టేడియం నిర్మాణం చేపట్టనున్నామని వెల్లడించారు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు వి ఎం ఆర్ డి ఎ సంయుక్తంగా కలిసి నిర్మిస్తున్న ఈ స్టేడియంలో హాకీ, వెయిట్ లిఫ్టింగ్, వాకింగ్ ట్రాక్, కోకో, వాలీబాల్ లాంటి ఆటలకు వీలుగా ఉండేలా నిర్మాణం చేపడుతున్నామని ఇదేవిధంగా తిరుపతి, విజయవాడలో కూడా మినీ స్టేడియంలు నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

## ఏపీ సహా ఏడు రాష్ట్రాల్లో హై అలర్ట్...

న్యూఢిల్లీ: ఆర్టికల్ 370 రద్దు నేపథ్యంలో పుల్వామా తరహా ఉగ్రదాడులు జరగొచ్చంటూ నిఘా వర్గాలు హై అలర్ట్ ప్రకటించాయి. కశ్మీర్ లోయతో పాటు దేశంలోని కనీసం ఏడు రాష్ట్రాల్లో భారీ ఉగ్రదాడికి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రసంస్థ జైషే మహ్మద్ కుట్రపన్నినట్టు నిఘా వర్గాలు పసిగట్టాయి. దాడుల కోసం సదరు ఉగ్రసంస్థకు పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ సహకారం కూడా ఉన్నట్టు సమాచారం. ఈ ఏడాది ఫిబ్రవరిలో పుల్వామాలో జరిగిన దాడిలో 50 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కాగా ఇప్పుడు మళ్లీ అదే తరహాలో ఆర్మీ, పోలీసులు, ఇతర సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడి చేసేందుకు జైషే కుట్రపన్నినట్టు తెలుస్తోంది. దీంతో ముందస్తు జాగ్రత్తగా ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ సహా ఇతర ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు.

# ధర్మ రక్షణ కోసం మనగుడి

- ఆగస్టు 9 నుంచి 15 వరకు
- టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి
- పూజాసామగ్రికి శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



తిరుమలః సనాతన ధర్మప్రచారంలో భాగంగా ఆగస్టు 9 నుంచి15 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన 11,500 ఆలయాల నందు19వ విడత మనగుడి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం మనగుడి పూజా సామగ్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం నుంచి తిరుమల ప్రత్యేకాధికారి ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఛైర్మన్ మనగుడి పూజాసామగ్రిని ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకెళ్లారు. ఆలయంలో శ్రీవారి పాదాల వద్ద మనగుడి సామగ్రిని ఉంచి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ధర్మప్రచారానికి ఆలయాలు వేదికలన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయని వివరించారు. మనగుడి కార్యక్రమం కోసం అక్షింతలు, కంకణాలు, పసుపు, కుంకుమ, కలకండ తదితర పూజాసామగ్రిని శ్రీవారి పాదాల చెంత ఉంచి పూజలు చేశామన్నారు. అనంతరం పూజాసామగ్రిని ఆలయాలకు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఆలయాల్లో ఆగస్టు 9న వరలక్ష్మీ వ్రతం విశిష్టతపై ధార్మిక ప్రసంగం, 10 నుంచి 14 వరకు రామాయణ, మహాభారత, భాగవతాలపై ధార్మిక ప్రసంగం, 15న శ్రావణ పౌర్ణమి విశిష్టతపై ధార్మికోపన్యాసాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక భజన మండళ్ల సభ్యులు, శ్రీవారి సేవకులు కలిసి మనగుడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి డా. రమణప్రసాద్, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, పేష్కార్ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభాగస్వామ్యంతో మార్పు సాధ్యం

- మార్పు, పరివర్తనకు ప్రభుత్వం కృషిచేస్తోంది
- డిజిపి గౌతం సవాంగ్



విశాఖపట్నం : ప్రజా భాగస్వామ్యంతో మార్పును తీసుకురావడానికి పోలీసు శాఖ పనిచేస్తోందని రాష్ట్ర డిజిపి గౌతం సవాంగ్ అన్నారు. గురువారం సాయంత్రం ఏయూ పాలక మండలి సమావేశంలో ఆయన వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిజిపి గౌతం సవాంగ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం రాష్ట్రంలో ఒక కొత్త మార్పును తీసుకురావడానికి, పరివర్తనను కల్పించే దిశగా కృషిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం, మహిళలు రక్షణ ప్రధానంగా సేవలను విస్తరించడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ అందిస్తున్న సేవలకు సహకారం అందించడానికి వర్సిటీ వీసీ ఆ చార్య ప్రసాద రెడ్డి చూపిన చొరవ ఎంతో అభినందనీయమన్నారు. ఇన్ఫర్మేషనల్ టెక్నాలజీ, సాంకేతికతలను ఉపయుక్తంగా నిలుపుకుంటూ వర్చువల్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని వీసీ ప్రసాద రెడ్డి చేసిన ప్రతిపాదన తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ఈ ఆలోచనతో తక్కువ ఖర్చుతో, పోలీసుల సేవలు ప్రజలకు చేరువ అవుతాయన్నారు. ఎవరైనా సులభంగా ఫిర్యాదు చేసే అవకావం దీని వలన కలుగుతుందన్నారు. ఏపీ పోలీసులు ఒక కొత్త ట్రెండ్‌ను ఏర్పరుస్తూ పనిచేయడం జరుగుతోందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు అనుసరించే విధానాలు ఇతర రాష్ట్రాలకు ఎంతో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విద్యాసంస్థలు, ఇతర సంస్థలతో కలసి పనిచేయడం ఎంతో అవసరమన్నారు. జ్ఞానాన్ని అందించే కేంద్రంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తుందన్నారు. ఏయూతో కలసి పనిచేయడానికి తాము సంసిద్ధులుగా ఉన్నామన్నారు. ఏయూవీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సామాజిక సమస్యలపై విశ్వవిద్యాలయం పనిచేస్తుందన్నారు. ప్రజల కోసం పనిచేస్తామన్నారు. ప్రభుత్వానికి బాసటగా పనిచేస్తామన్నారు. సమస్యలకు అవసరమైన పరిష్కారాలను అన్వేషించే దిశగా వర్సిటీ సేవలు అందిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం చరిత్రను వివరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య కె.రామ మోహన రావు, ఆచార్య రమణ మూర్తి, ఆచార్య టి.వినోద రావు, ఆచార్య శివప్రసాద్, ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య ఎం.ప్రమీల దేవి, డాక్టర్ చల్లా రామక్రిష్ణ , పోలీసు కమీషనర్ ఆర్.కె మీన తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ తరపున డిజిపి గౌతం సవాంగ్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.



# చట్టాలపై అవగాహనతోనే సత్ఫలితాలు సాధ్యం

- సమాజంలోని ప్రజల కష్టనష్టాలను చట్టం దృష్టికి తీసుకువెళ్లాలి
- మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత
- సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్





విజయవాడ : రాజ్యాంగంలోని పొందుపర్చిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగిననాడే సత్ఫలితాలు సాధ్యపడతాయని సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్ తెలియజేశారు. రాష్ట్ర రాజధాని విజయవాడ వేదికగా మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సుకు జస్టిస్ బాలకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల చట్టాలపై హ్యూమన్ రైట్స్ మిషన్ సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. సమాజంలో ప్రజలకు జరుగుతున్న కష్ట నష్టాలను తెలుసుకుని వారి ఇబ్బందులను చట్టం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

పోలీసు చట్టాలను పూర్తిగా అవగతం చేసుకుని వాటిని గౌరవిస్తూ తద్వారా ప్రజలకు కలిగే ఉపయోగాలను తెలియజేయాలని ఆయన అన్నారు. భార రాజ్యాంగం ప్రతీ మానవునికి స్వతహాగా కొన్ని హక్కులను కల్పించిందని, వాటి పరిరక్షణకు మిషన్ సభ్యులు సహా ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం జస్టిస్ బాలకృష్ణన్‌కు మిషన్ సభ్యులు ఘనసన్మానం చేశారు. మిషన్ బాధ్యతలను నిర్వర్తిస్తున్న వివిధ శాఖలకు చెందిన వారికి సన్మానాలు చేసి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మిషన్ చైర్మన్ మహేంద్ర శర్మ, జాతీయ కార్యనిర్వహక కార్యదర్శి (విశాఖపట్నం, కళా ఆసుపత్రి అధినేత) డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుగుణ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాన్ బాబు, ఉత్తర ప్రదేశ్ ఇన్‌ఛార్జి శ్రీవాస్తవ, ప్రసాద్ బాబు, జిల్లా అధ్యక్షుడు నాగుల్ మీరావళి మరియు మిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కియా సెల్టాస్ విడుదల



పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ ఆటోమొబైల్ రంగంలో నవశకం ఆరంభమైంది. ఆంధ్రా తయారీ కియా కారు లాంఛనంగా మార్కెట్‌లోకి విడుదలైంది. సెల్టాస్ మోడల్ వాహనాన్ని గురువారం కియా సంస్థ ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో కియా సంస్థ ప్రతినిధులతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి శంకరనారాయణ, ఏపీఐఐసీ ఛైర్‌పర్సన్ రోజా పాల్గొన్నారు. అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో సుమారు 530 ఎకరాల విస్తీర్ణంలో రెండేళ్ల క్రితం ప్రారంభమైన కియా మోటార్స్ కంపెనీ అతివేగంగా నిర్మాణం జరిగింది. అంతేవేగంగా కార్ల ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌లో తయారైన తొలి కారును గురువారం విడుదల చేశారు.

కియా నూతన ట్రెండ్ తేవాలి : టీడీపీ అధినేత చంద్రబాబు

కియా పరిశ్రమ నుంచి మొదటి కారు మార్కెట్‌లోకి విడుదల కావడాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఆటోమొబైల్ రంగంలో కియా నూతన ట్రెండ్ తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పరిశ్రమ అనంతపురానికి తీసుకురావడం వెనుక చాలా మంది చాలా రకాలుగా పనిచేశారని గుర్తుచేసుకున్నారు. ఈ కారు విజయవంతం కావాలని.. అనంతపురం జిల్లా పెనుకొండలో కియా పరిశ్రమ పెట్టినందుకు యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com